ప్రజాశక్తి

ఆదివారం 14 జనవరి 2024 | 8 పేజీలు

ఎన్‌టిఆర్ | కృష్ణా

పందెం కోడి

సాంప్రదాయ క్రీడల పేరుతో సంక్రాంతి పండుగకు కోడి పందేలు, జూద క్రీడలకు పలు చోట్ల బరులు సిద్ధమయ్యాయి. ఉమ్మడి కృష్ణాజిల్లాలో జరిగే పందేలను వీక్షించడానికి తెలుగు రాష్ట్రాలలోని రాజకీయ, సినీ, వ్యాపార ప్రముఖులు తరలివస్తారు. అందుకు తగ్గట్లు ఏర్పాట్లు జరుగుతున్నాయి. పోలీసుల జోక్యం లేకుండా పందేల నిర్వహణకు రాజకీయ నాయకులు, ప్రజాప్రతినిధులపై నిర్వాహకులు ఒత్తిడి తెస్తున్నారు. ఎన్నికలు సమీపిస్తున్న నేపథ్యంలో ప్రధాన రాజకీయ పార్టీల నేతలు కూడా పందేలకు సైతం ఢీ అంటే ఢీ అంటూ పోటీ పడుతున్నారు. ఇప్పటికే నిర్వాహకులు కోడిపందాల బరులు, పేకాట పాయింట్లకు వేలం పాటలు నిర్వహించారని తెలిసింది. పేకాట పాయింట్లకు అత్యధికంగా రూ.10 లక్షల వరకు వేలం పాటలు జరిగినట్లు తెలిసింది. ప్రభుత్వం కూడా సంక్రాంతి పండుగ మూడు రోజులూ చూసీచూడనట్లుగా వ్యవహరిస్తోంది.

(పూర్తి వివరాలు మెయిన్, టాబ్లాయిడ్ లోపలి పేజీల్లో)

పండుగ హుషారు

- జాతీయ రహదారిపై వాహనాలు పరుగులు
- టోల్ గేట్ల వద్ద నిలిచిన ట్రాఫిక్

కీసర టోల్‌ప్లాజా వద్ద బారులు తీరిన వాహనాలు

ప్రజాశక్తి - కంచికచర్ల : సంక్రాంతి పండుగ సందర్భంగా సొంతూళ్లకు జనం బయలుదేరటంతో 65వ నెంబరు జాతీయ రహదారిపై సందడి నెలకొంది. హైదరాబాద్ తోపాటు తెలంగాణ రాష్ట్రంలో వివిధ ప్రాంతాల్లో స్థిరపడ్డ కోస్తా జిల్లాల వాసులు తమ తమ వాహనాల్లో స్వగ్రామాలకు బయలు దేరారు. దీంతో శనివారం కూడా హైదరాబాద్ - విజయవాడ జతీయ రహదారిపై వాహనాల సంఖ్య పెరిగింది. తెల్లవారుజామున పొగమంచులో కూడా వాహనాలు క్యూ కట్టాయి. రాత్రి వరకు ఖరీదైన కార్లు జాతీయ రహదారిపై బారులు తీరడంతో రహదారి కిక్కిరిసింది. ఎన్టీఆర్ జిల్లా జగ్గయ్యపేట వద్ద చిల్లకల్లు టోల్ ప్లాజా, కంచికచర్ల మండలం కీసర టోల్ ప్లాజా వద్దకు ఒక్కసారిగా వాహనాలు రావటంతో రద్దీ పెరిగింది. ఎన్టీఆర్ జిల్లాలో జగ్గయ్యపేట నుండి విజయవాడ వరకు దారి పొడవునా చీమలదండులా వాహనాల ప్రయాణించాయి. దీంతో కంచికచర్ల, నందిగామ, ఇబ్రహీంపట్నం, విజయవాడ నగరంలో ట్రాఫిక్ తీవ్ర అంతరాయం ఏర్పడింది. గంటల తరబడి ప్రయాణం సాగడంతో ప్రయాణికులు ఇబ్బంది పడ్డారు. శనివారం సాయంత్రానికి 10 వేలకు పైగా వాహనాలు విజయవాడ వైపు ప్రయాణించినట్లు కీసర టోల్ ప్లాజా సిబ్బంది తెలిపారు. అయితే అక్కడ ఫాస్టాగ్ సర్వర్ మొరాయిం చటంతో ట్రాఫిక్‌కు తీవ్ర అంతరాయం ఏర్పడింది.



వైసిపి, టిడిపిల్లో

అసంతృప్తి సెగలు

- వైసిపి బందరు ఎంపి బాలశౌరి రాజీనామా
- చంద్రబాబు వద్ద బోడే అనుచరుల నిరసన
- వైసిపి సిట్టింగ్ ఎంఎల్‌ఎల్లోనూ అసహనం
- టిడిపిలోకి వైసిపి నేత బొప్పన ?

ప్రజాశక్తి - కృష్ణా, విజయవాడ ప్రతినిధులు

ఎంపి, అసెంబ్లీ నియోజకవర్గాలకు ఇన్చార్జులను ప్రకటిస్తూ వస్తున్న వైసిపి, టిడిపిల్లో అసంతృప్తులు పెరిగిపోతున్నారు. తమను కాదని మరొకరికి ఇన్చార్జుల బాధ్యతలు అప్పగిస్తుండడంతో సిట్టింట్ ఎంపి, ఎంఎల్‌ఎలతోపాటు మాజీలూ తీవ్ర ఆగ్రహంతో ఉన్నారు. తమ దారి తాము చూసుకుంటున్నారు. కృష్ణా, ఎన్‌టిఆర్ జిల్లాల్లో పార్లమెంట్, అసెంబ్లీ స్థానాలు ఆశించి భంగపడిన నేతలు ఆయా పార్టీలకు రాజీనామా చేస్తున్నారు. మరికొందరు రాజీనామాలకు సిద్ధపడుతున్నారు. పెనమలూరు వైసిపి సిట్టింగ్ ఎంఎల్‌ఎ కె.పార్థసారథి టిడిపిలో చేరేందుకు రంగం సిద్ధం చేసుకుంటున్నారని వార్తలు వస్తున్న నేపథ్యంలో బోడే ప్రసాద్ అప్రమత్తమయ్యారు. టిడిపి పెనమలూరు నియోజకవర్గ ఇన్చార్జిగా ఉన్న మాజీ ఎంఎల్‌ఎ బోడే ప్రసాద్ శనివారం తాడిగడప సిఐడి కార్యాలయానికి పార్టీ అధినేత చంద్రబాబు వచ్చిన సమయంలో ఆయన అనుచరులు కలాటా సృష్టించారు. చంద్రబాబు కాన్వాయ్‌లోకి దూసుకొచ్చి పార్టీని నమ్ముకుని ఇప్పటి వరకు పనిచేసిన బోడే ప్రసాద్‌కే సీటు ఇవ్వాలని నినాదాలు చేయడం చర్చనీయాంశమైంది. వైసిపి నుండి వస్తున్న సారథికి సీటు ఇవ్వడాన్ని అంగీకరించబోమని (మిగతా 6లో)

ధాన్యానికి దక్కని మద్దతు ధర !

- సేకరణలో మిల్లర్లు ఆడిందే ఆట
- తుపానుకు దెబ్బతిన్న ధాన్యం
- నాణ్యమైన ధాన్యం ధరలోనూ కోతలు
- రోజుకో నిర్ణయంతో సమస్యలు

ప్రజాశక్తి - కృష్ణాప్రతినిధి

రైతు భరోసా కేంద్రాల (ఆర్‌బికె) ద్వారా మద్దతు ధరకు ధాన్యం సేకరిస్తామని ప్రభుత్వం చెబుతున్న మాటలు నీటిమూటలవుతున్నాయి. దీంతో ప్రభుత్వం ఏర్పాటు చేసిన ఆర్‌బికెలు నామ్‌కే వాస్తేగా మారిపోయాయి. ధాన్యం సేకరణలో రైస్ మిల్లర్లు ఆడింది ఆట పాడిందిపాటగా మారిపోయిందని రైతులు ఆందోళన చెందుతున్నారు. తడిసిన ధాన్యాన్ని మిల్లర్లు అడిగిన ధరకే అంటే కనీస మద్దతు ధరలో సగానికి రైతులు విక్రయించుకోవాల్సిన దుస్థితి ఏర్పడింది. ఈక్రాప్ నమోదులో చిన్న పాటి వ్యత్యాసాన్ని సాకుగా చూపుతూ నాణ్యమైన ధాన్యం ధరలోనూ కోత విధిస్తున్నారు. ధాన్యం సేకరణలో కొందరు మిల్లర్లునిలువు దోపిడీ చేస్తున్నా అధికార యంత్రాంగం చేష్టలుడిగి చూడటం రైతులను ఆందోళనకు గురిచేస్తోంది.

కృష్ణాజిల్లా చల్లపల్లి మండలం వక్కలగడ్డకు చెందిన కౌలు రైతు ఆదివరపు వెంకటేశ్వరరావు సమీపంలోని ఘంటసాల మండలం చిట్టూర్పులోని వ్యవసాయ భూమి కౌలుకు తీసుకుని 1262 రకం వరి సాగు చేశారు. ధాన్యం నూర్పిడి చేశారు. ఆర్‌బికెలో విక్రయించేందుకు ఆ ధాన్యాన్ని తీసుకెళ్లారు. అయితే ఈ ధాన్యాన్ని ఈ క్రాప్‌లో ఎంటియు 1061 రకంగా నమోదై ఉంది. దీంతో రైస్ మిల్లరు ఈ కారణాన్ని చూపుతూ అత్యంత నాణ్యంగా ఉన్న ధాన్యం ధరలోనూ కోత పెట్టారు. కనీస మద్దతు ధర రూ.1630కు కొనుగోలు చేయాల్సిన ధాన్యానికి రూ.1530 మాత్రమే ధర నిర్ణయించారు. ఒక్కో బస్తాకు రూ.100 కోత పెట్టారు. 46 బస్తాల ధాన్యాన్ని మిల్లరు అడిగిన ధరకు విక్రయించిన ఈ కౌలు రైతు రూ.4,600 నష్టపోయాడు. చిట్టూర్పుకు చెందిన మరో రైతు ఆదివరపు వెంకటేశ్వరరావు (మిగతా 6లో)

అక్రమంగా తరలిస్తున్న బియ్యం స్వాధీనం

ప్రజాశక్తి - నందిగామ : అక్రమంగా తరలిస్తున్న ఐదు క్వింటాళ్ల రేషన్ బియ్యాన్ని నందిగామ డిటి రామ్మూర్తి శనివారం పట్టుకుని రేషన్ డిపోకు తరలించారు. చెరువు బజార్‌లో శివ అనే వ్యక్తి ఐదు క్వింటాల రేషన్ బియ్యాన్ని ఆటోలో తరలిస్తుండగా డిటి ఆటోను ఆపి ఎక్కడినుండి తీసుకువస్తున్నావని అడిగారు. దీంతో శివ రోడ్డుపైన ఆ బియ్యాన్ని పడేసి తన ఆటోతో పరారయ్యాడు. శివ రేషన్ బియ్యాన్ని ఎక్కడపడితే అక్కడ కొని, అక్రమంగా తరలిస్తూ ఉంటాడని కొందరు చెబుతున్నారు. ఎప్పుడు రేషన్ బియ్యాన్ని తక్కువ రేటుకు పేదల వద్ద నుండి కొని అధిక రేటుకి అమ్ముకొని, అక్రమ రేషన్ బియ్యం మాఫియా ముఠాకి అమ్ముతుంటాడని సమాచారం. బియ్యాన్ని స్వాధీనం చేసుకుని షాప్ నెంబర్ 5కు తరలిస్తున్నట్లు డిటి రామ్మూర్తి తెలిపారు.

బస్టాండ్ నిర్మించాలని నిరసన

ప్రజాశక్తి - మైలవరం : మండలంలోని చంద్రగూడెం గ్రామంలో 30 సంవత్సరాల క్రితం చిరంజీవి అభిమానులు నిర్మించిన బస్టాండ్‌ను కూల్చారని శనివారం చిరంజీవి అభిమానులు, జనసేన పార్టీ నాయకులు నిరసన చేపట్టారు. ఈ సందర్భంగా పలువురు నాయకులు మాట్లాడుతూ బస్టాండ్ కుల్చినచోటే కట్టించే ఇవ్వాలని, బస్టాండ్‌ను కూల్చిన వారిపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.

నాంచారయ్య సేవలు మరువలేనివి

స్థూపం వద్ద నివాళులర్పిస్తున్న దృశ్యం

ప్రజాశక్తి - వత్సవాయి : గంటా నాంచార్య సేవలు మరువ లేనివని రైతు సంఘం జిల్లా కమిటీ సభ్యులు మండెపూడి చంద్రశేఖర్ అన్నారు. శనివారం మండలం లోని మక్కపేట గ్రామంలో గంట నాంచారయ్య మూడో వర్థంతి ఘనంగా నిర్వహించారు. సిపిఎం మండల కార్యదర్శి తమ్మినేని రమేష్ అధ్యక్షతన సమావేశం ఏర్పాటు చేశారు. ముందుగా సిపిఎం సీనియర్ సభ్యులు కోచూరి కష్ణ పార్టీ జెండా ఎగరవేశారు. నాంచారయ్య స్థూపానికి మండల కమిటీ సభ్యులు మండపూడి చంద్రశేఖర్, నాంచార్య సతీమణి గంట జ్ఞాని సుందరి స్థూపానికి పూలమాలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజా సమస్యలపై నిరంతరం పనిచేసేవారు ప్రజల హదయాల్లో స్థిరస్థాయిగా నిలిచిపోతారన్నారు. సిపిఎం మండల కార్యదర్శి తమ్మినేని రమేష్, మండల కమిటీ సభ్యులు జజ్జవరపు వెంకటరావు మాట్లాడారు. ఈ కార్యక్రమంలో మండల కమిటీ సభ్యులు కనకపుడి పటేల్, దంతాల వెంకటేశ్వర్లు, సోమ రవి, గంటా పద్మి, గంటా లీలామణి, లీలారాణి, ఎల్ఐసి ప్రసాద్, తదితరుల పాల్గొని నివాళులర్పించారు.

పవన్ కళ్యాన్‌ను కలిసిన జలీల్‌ఖాన్

పవన్ కళ్యాణ్‌తో జలీల్‌ఖాన్

ప్రజాశక్తి - వన్‌టౌన్ : తెలుగుదేశం, జనసేన పొత్తులలో భాగంగా మాజీ ఎమ్మెల్యే, తెలుగుదేశం పశ్చిమ నియోజకవర్గ నాయకులు జలీల్‌ఖాన్ జనసేన పార్టీ అధినేత పవన్ కళ్యాణ్‌ను శనివారం మర్యాద పూర్వకంగా కలిశారు. మంగళగిరిలో గల జనసేన పార్టీ ప్రధాన కార్యాలయంలో పవన్ కళ్యాణ్‌ను జలీల్ ఖాన్ కలిసి శాలువాతో సత్కరించారు.

వివాదాలకు కేంద్రంగా బరులు

ప్రజాశక్తి ఇబ్రహీంపట్నం: సంక్రాంతి అంటేనే సరదాల సాంప్రదాయక పండగ. అందులో భాగంగా సాంప్రదాయక క్రీడలతో పాటుగా సరదాల పేరుతో జుదాలు ఆపడం కూడా పరిపాటి. సంప్రదాయ క్రీడ పేరుతో వేయ చూస్తున్న కోడి పందాలకు రాజకీయ నాయకుల ప్రోద్భలంతో ప్రతి ఏటా నిర్వహిస్తూనే ఉన్నారు. సరదా వరకు అయితే పర్వాలేదు కానీ అవి పెరిగి వివాదాలకు కారణమవుతున్నాయి. తుమ్మలపాలెం- మూలపాడు గ్రామాలలో ఈ సంఘటనలు విరివిగా జరిగే అవకాశం ఎక్కువగా ఉన్నాయి. పోలీసుల హెచ్చరికలను పెడచెవిన పెట్టి బరులు ఏర్పాటు చేయడానికి సిద్ధం అవుతున్నారు. పోలీసులు మాత్రం రాజకీయ ఒత్తిళ్ళతో, పైనుండి అనుమతులు వస్తుండటంతో ప్రేక్షక పాత్ర పోషిస్తున్నారు. లా అండ్ ఆర్డర్ ప్రాబ్లం వచ్చినప్పుడు దాని కంట్రోల్ చేయలేక తెలియక తలలు పట్టుకునే పరిస్థితి కనిపిస్తోంది.

కొనసాగుతున్న అంగన్వాడీల సమ్మె

తమ న్యాయమైన కోర్కెలు పరిష్కరించాలని అంగన్వాడీలు 33 రోజులుగా చేస్తున్న సమ్మె పలు రూపాల్లో కొనసాగుతోంది. ర్యాలీలు, సంతకాల సేకరణలు, కోలాటం, చిన్నపిల్లల ఆటపాట, పలువురి రాష్ట్ర జాతీయ నాయకుల మద్దతుతో అంగన్వాడీల సమ్మెకు ఆదరణ పెరుగుతోంది. చర్చలకు పిలిచి అంగన్వాడీలను అవమానిస్తున్నారంటూ ప్రభుత్వంపై అంగన్వాడీలు మండిపడుతున్నారు.

విజయవాడలో బ్యానర్‌పై సంతకం చేస్తున్న ఎ ంఎల్‌సి కె.ఎస్.లక్ష్మణరావు

ప్రజాశక్తి - విజయవాడ : 33వ రోజుకు చేరిన అంగన్‌వాడీల సమ్మె సందర్భంగా శనివారం రిలే దీక్షలు ప్రారంభమయ్యాయి. దీనిలో 16 మంది అంగన్‌వాడీ వర్కర్లు అండ్ హెల్పర్లు కూర్చున్నారు. తొలుత సంతకాల సేకరణ కార్యక్రమాన్ని ఎమ్మెల్సీ కెఎస్ లక్ష్మణరావు తన సంతకం చేసి ప్రారంభించారు. సిపిఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు చిగురుపాటి బాబూరావు, సినీ నిర్మాత తమ్మారెడ్డి భరద్వాజ, ఎపి ప్రత్యేక హోదా సాధన సమితి కన్వీనర్ చలసాని శ్రీనివాసరావు, జయభారత్ నేషనల్ పార్టీ నేత జెడి లక్ష్మీనారాయణ, సిఐటియు రాష్ట్ర అధ్యక్షులు ఎవి.నాగేశ్వరరావు, ఉపాధ్యక్షులు పి.అజయ్‌కుమార్, ఎపి మునిసిపల్ వర్కర్స్ అండ్ ఎంప్లాయిస్ ఫెడరేషన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కె.ఉమామహేశ్వరరావు, ఎపి అంగన్‌వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ రాష్ట్ర అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు జి.బేబిరాణి, కె.సుబ్బరావమ్మ, తెలుగుదేశం, జనసేన పార్టీ అధ్యక్షులు సత్యారెడ్డి, సిపిఎం ఎన్‌టిఆర్ జిల్లా కార్యదర్శి డివి.కృష్ణ, ఐఎఫ్‌టియు నాయకులు పోలారి, రవిచంద్ర తదితరులు పాల్గొన్నారు. కెఎస్ లక్ష్మణరావు మాట్లాడుతూ అంగన్‌వాడీల సమ్మె న్యాయసమ్మతమైనదని, ఈ సమ్మె విజయవంతం కావాలని ఆకాంక్షించారు. అంగన్‌వాడీల న్యాయమైన సమస్యలను పిడిఎఫ్ ఎమ్మెల్సీల తరుపున రిప్రజెంటేషన్ ద్వారా రాష్ట్ర ప్రభుత్వం దృష్టికి తాను తీసుకెళ్తానని, అధికారులతో కూడా మాట్లాడతానని తెలిపారు. సినీనిర్మాత తమ్మారెడ్డి భరద్వాజ మాట్లాడుతూ అంగన్‌వాడీల న్యాయమైన సమ్మెకు సినీ నిర్మాతగా తన సంపూర్ణ మద్దతునిస్తున్నానని తెలిపారు. దశాబ్దాల తరబడి పని చేస్తున్నా అంగన్‌వాడీలను ఉద్యోగులుగా గుర్తించకపోవడం దారుణమన్నారు. జెడి లక్ష్మీనారాయణ, చిగురుపాటి బాబూరావు మాట్లాడుతూ అంగన్‌వాడీలను రాష్ట్ర ప్రభుత్వం చిన్న చూపు చూస్తుందని, రానున్న కాలంలో అంగన్‌వాడీలు, ఇతర కార్మికవర్గం కలిసి లక్షలాది మంది ఈ ప్రభుత్వానికి తగిన గుణపాఠం చెప్తారని హెచ్చరించారు. సిఐటియు జిల్లా అధ్యక్షులు ఎ.వెంకటేశ్వరరావు, యూనియన్ జిల్లాప్రధాన కార్యదర్శి ఎన్‌సిహెచ్.సుప్రజ, అధ్యక్షులు టి.గజలక్ష్మి, ఎ.జయనీరత్నకుమారి, బి యల్లారాణి, ఉమాదేవి తదితరులు పాల్గొన్నారు. **మైలవరం :** అంగన్వాడీల సమస్యలను పరిష్కరించాలని కోరుతూ స్థానిక ఎంపిడిఓ కార్యాలయం వద్ద అంగన్వాడీలు చేస్తున్న సమ్మె శనివారం 33వ రోజుకు చేరుకుంది. ఈ సందర్భంగా ఎంపిడిఓ కార్యాలయం నుండి పంచాయతీ కార్యాలయం వరకు ర్యాలీ చేసి జగనన్నకి చెబుదాం సంతకాల సేకరణ కార్యక్రమం చేపట్టారు. అంగన్వాడిలు చేస్తున్న సమ్మెకు రైతు సంఘం మండల కార్యదర్శి వజ్రాల వెంకటరెడ్డి సంఘీభావం తెలిపి మాట్లాడారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన సిఐటియు జిల్లా కార్యదర్శి కమల మాట్లాడుతూ అంగన్వాడీల జీతం విషయంలో స్పష్టమైన విషయం ప్రకటించాలన్నారు. ఈ కార్యక్రమంలో మైలవరం జి కొండూరు మండలాల సిఐటియు కార్యదర్శులు సిహెచ్ సుధాకర్, బాలకష్ణ, అంగన్వాడి వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ నాయకులు పుష్పకుమారి, తదితరులు పాల్గొన్నారు. **తిరువూరు :** అంగన్వాడి వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ (సిఐటియు) ఆధ్వర్యంలో రాష్ట్రవ్యాప్తంగా కొనసాగుతున్న నిరవధిక సమ్మె తిరువూరులో తహశీల్దార్ కార్యాలయం ముందు కొనసాగింది. ప్రభుత్వం తమ డిమాండ్లను పరిష్కరించడానికి కాలయాపన చేస్తుందని అంగన్వాడీలు ధ్వజమెత్తారు. ఈ కార్యక్రమంలో సిఐటియు మండల కార్యదర్శి బి.వెంకటేశ్వరరావు, యూనియన్ నాయకులు పద్మ, ఉష, సుశీల, శ్రీలక్ష్మి తదితరులు పాల్గొన్నారు. **జగ్గయ్యపేట:** పట్టణంలోని తహశీల్దార్ కార్యాలయం వద్ద అంగన్వాడీల సమస్యల పరిష్కారం కోసం నిరసన కార్యక్రమంలో భాగంగా ఏపీ అంగన్వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ (సిఐటియు) యూనియన్ ఆధ్వర్యంలో 33వ రోజు శనివారం అంగన్వాడీలు, హెల్పర్‌లు అంగన్వాడీల సమస్యలు పరిష్కరించాలని కోరుతూ ముగ్గులు వేసి కోలాటంతో నిరసన కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా అంగన్వాడీల పోరాట నిధి కింద గంటా నాంచారయ్య 3వ వర్థంతి సందర్భంగా ఆయన కుమార్తె, కోడలు జి.లీలా మణి, జి.నీలారాణి రూ.5 వేలు, సిఐటియు నాయకులు వి.వి.రాంప్రసాద్ రూ.2 వేలను సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి ఎన్.సిహెచ్ శ్రీనివాస్ చేతుల మీదుగా చిల్లకల్లు సెక్టార్ నాయకులకు అందజేశారు. ఈ సందర్భంగా సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి ఎన్.సిహెచ్.శ్రీనివాస్ మాట్లాడుతూ అంగన్వాడీల సమస్యలను ప్రభుత్వం 33 రోజులైనా పరిష్కరించకపోవడం దారుణమని అంగన్వాడీలకు క్రిస్టమస్, నూతన సంవత్సరం, బోగి, సంక్రాంతి పండుగలు టెంట్ కిందే జరుపుకుంటున్నారని అయినప్పటికీ నాయకులకు, ప్రభుత్వానికి కనికరం లేకుండా పోయిందని అన్నారు. ఈ సందర్భంగా అంగన్వాడీలు కోలాటం వేస్తూ నిరసన తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రజా సంఘాల నాయకులు కోటా కష్ణ, దంతాల వెంకటేశ్వర్లు, బి.రాము, రావేళ్ళ శేషు, వి.వి.రాంప్రసాద్, అంగన్వాడీ యూనియన్ నాయకులు టి.మధుకుమారి, అంజమ్మ, విశాలాక్షి, ఖాజాబి, హసీనా తదితరులు పాల్గొన్నారు. **నందిగామ :** రాష్ట్రవ్యాప్తంగా అంగన్వాడీల సమ్మె శనివారం 33వ రోజు నందిగామలో కొనసాగింది. యుటిఎఫ్ నాయకులు అంగన్వాడీ కార్మికుల దీక్షా శిబిరాన్ని సందర్శించి రూ.25 వేలకు పైగా విరాళం యుటిఎఫ్ జిల్లా కార్యదర్శి బొద్దు కోలు రమణయ్య, మాజీ కోశాధికారి మహేశ్వర వెంకటేశ్వరరావు అందజేశారు. కాంగ్రెస్ తరపున రూ.4 వేల విరాళం డిసిసి అద్యక్షుడు బొర్రా కిరణ్, పాలేటి సతీష్, కాంగ్రెస్ నాయకులు మందా వజ్రయ్య, ఐలపోగు భాస్కరరావు, గోపు నరేంద్ర, శ్యామ్, కనకపూడి వెంకటేశ్వరరావు, పెసరమల్లి శ్యామ్, తదితరులు అందజేశారు.

జగ్గయ్యపేటలో అంగన్వాడీలకు విరాళమిస్తూ

మైలవరంలో

నందిగామలో విరాళం అందజేస్తున్న బొర్రా కిరణ్

నందిగామలో అంగన్వాడీ కార్మికులకు రూ.25 వేలు విరాళం అందజేస్తున్న యుటిఎఫ్ నాయకులు

తిరువూరులో

మొదటి అంతరిక్ష వ్యోమగామి రాకేష్ శర్మ జన్మదిన వేడుకలు

ప్రజాశక్తి - వన్‌టౌన్ : భారతీయ అంతరిక్ష మొట్టమొదటి వ్యోమగామి రాకేష్ శర్మ 75వ జన్మదిన వేడుకలు స్థానిక కేఎల్ రావు నగర్, రాకేష్ పబ్లిక్ స్కూల్‌లో శనివారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమం రాకేష్ పబ్లిక్ స్కూల్ కరస్పాండెంట్ డాక్టర్ ఎన్.వి.రావు అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో పేద మహిళలకు వంద మందికి డాక్టర్ ఎన్.వి.రావు చేతుల మీదుగా చీరలను పంపిణీ చేశారు. విద్యార్థులకు బిస్కెట్ ప్యాకెట్లను, అందజేశారు. ఈ సందర్భంగా ఉపాధ్యాయులు అందరూ 'లాంగ్ లివ్ రాకేష్ శర్మ' నినాదాలతో వారిని ఆశీర్వదించారు. ఈ సందర్భంగా రాకేష్ పబ్లిక్ స్కూల్ కరస్పాండెంట్ డా. ఎన్.వి. రావు మాట్లాడుతూ మన దేశ మొదటి అంతరిక్ష యోమోగామి, ఆనాటి సాంకేతిక పరిజ్ఞానానికి చిహ్నం రాకేష్ శర్మ అన్నారు. ఆయన పేరు మీద రాకేష్ పబ్లిక్ స్కూల్ స్థాపించి గత 38 సంవత్సరాలుగా ఈ ప్రాంత పేద, మధ్యతరగతి విద్యార్థులకు, ఉత్తమ విద్యను అందించడానికి కషి చేస్తున్నట్లు తెలిపారు. అనంతరం రేణుకా దేవి మాట్లాడారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు మల్లేశ్వరి, మహారాజ్, మమత, షకీలా, ధనలక్ష్మి, చాముండేశ్వరి తదితరులు పాల్గొన్నారు.

ప్రధాన రహదారి పునరుద్ధరణ

పజాశక్తి - విజయవాడ : ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి సారథ్యంలో ఆశించిన దాని కంటే నియోజకవర్గం మెరుగైన ప్రగతిని సాధిస్తోందని ప్లానింగ్ బోర్డు ఉపాధ్యక్షులు, సెంట్రల్ ఎమ్మెల్యే మల్లాది విష్ణు అన్నారు. లోటస్ ప్రధాన గేటు నుంచి రాజరాజేశ్వరిపేట కట్ట రోడ్డు వరకు అయోధ్యనగర్ ప్రధాన రహదారిని రూ.20 లక్షల విఎంసి సాధారణ నిధులతో పునరుద్ధరించినట్లు శనివారం ఓ ప్రకటనలో తెలిపారు. మీసాల రాజారావు బ్రిడ్జి నుంచి మధురానగర్ జంక్షన్ మీదుగా పడవల రేవు జంక్షన్ వరకు మరో రూ. 20 లక్షల నిధులతో బీఆర్టీఎస్ రహదారి ప్యాచ్ వర్కులను పూర్తిచేసినట్లు వెల్లడించారు

తోపుడు బండ్లు పంపిణీ

ప్రజాశక్తి - విజయవాడ : సమాజ సేవలోనే నిజమైన సంతృప్తి ఉందని ఎమ్మెల్యే మల్లాది విష్ణు అన్నారు. మల్లాది వెంకట సుబ్బారావు - సుందరమ్మ ఛారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో శనివారం ఆంధ్రప్రభ కాలనీలోని జనహిత సదనంలో 15 మంది వీధి వ్యాపారులకు తోపుడు బండ్లను అందజేశారు.

లయన్స్‌క్లబ్ వ్యవస్థాపకుడి జయంతి

ప్రజాశక్తి - విస్సన్నపేట : విసన్నపేట లయన్స్ క్లబ్‌లో లయన్స్‌క్లబ్ వ్యవస్థాపకుడు ఎల్ఎన్ మెల్విన్ జోన్స్ 145వ జయంతి వేడుకల సందర్భంగా ఎల్ఎన్ డాక్టర్ ఎం.శ్రీనివాసరావు, ఎల్ఎన్ డాక్టర్.కె.రాజగోపాల్, లయన్ శ్రీనివాసరావు సౌజన్యంతో అన్నదానం చేపట్టారు. ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ ప్రసిడెంట్ వేమూరి శ్రీనివాసరావు, సెక్రెటరీ ఎం.శ్రీనివాసరావు ట్రెజరర్ కోట పుల్లారావు, జెడ్‌సి.జగన్మోహన్‌రెడ్డి జిల్లా నాయకులు ఎన్‌టి.వెంకటేశ్వరావు, జాన్ బాబు సభ్యులు ముంగ జయరాజు, వై.నరసింహారావు, మోహన్‌రావు, మోహన్‌రావు, పుల్లారావు, డాక్టర్ కిరణ్, వెంకటరెడ్డి, సూరిబాబు, హాస్పటల్ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

అలుపెరుగని అంగన్వాడీల పోరాటం

మచిలీపట్నంలో...

అవనిగడ్డలో...

బంటుమిల్లిలో..

చల్లపల్లిలో...

గన్నవరంలో...

కంకిపాడులో...

ఉయ్యూరులో...

ప్రజాశక్తి-గన్నవరం : అంగన్వాడీలు గన్నవరంలో అలుపెరగని పోరు కొనసాగిస్తున్నారు. ప్రభుత్వం ఎస్మా ప్రయోగించినా ఏమాత్రం వెనుకాడడం లేదు. శనివారం అంగన్వాడీల ఉద్యమం 33వ రోజుకు చేరుకుంది. అంగన్వాడీ కార్మికుల దీక్షా శిబిరాన్ని సిపిఎం నాయకులు బేతా శ్రీనివాసరావు సందర్శించి సంఘీభావం తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అంగన్వాడీ కార్యకర్తల పట్ల ప్రభుత్వం దుర్మార్గంగా వ్యవహరిస్తోందని ధ్వజమెత్తారు. అంగన్వాడీలు నిరసనలు చేస్తుంటే అరెస్టులు చేయడం, విధులకు హాజరు కాకపోతే ఉద్యోగాలు తీసేస్తామని బెదిరించడాన్ని ఖండించారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ సంఘం నాయకులు రమాదేవి, సాంబ, సిఐటియు నాయకులు వెంకటేశ్వం రావు పాల్గొన్నారు. **ప్రజాశక్తి కలక్టరేట్ (కష్ణా) :** అంగన్వాడి కార్యకర్తలకు ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి ఇచ్చిన హామీ మేరకు వేతనాలు పెంచాలని ,గ్రాట్యుటీ అమలు చేయాలని డిమాండ్ చేస్తూ అంగన్వాడి వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ కష్ణా జిల్లా కమిటీ ఆధ్వర్యంలో కష్ణా కలక్టరేట్ ధర్నా చౌక్ లో చేపట్టిన నిరవధిక సమ్మె శనివారానికి 33 వ రోజుకు చేరుకుంది. ఈ సందర్భంగా యూనియన్ జిల్లా కార్యదర్శి ఏ.రమాదేవి మాట్లాడుతూ ఎన్నికల ముందు అనేక హామీలు ఇచ్చి అధికారంలోకి వచ్చిన జగన్ మోహన్ రెడ్డి ఇప్పుడు వాటిని అమలు చేయాలని శాంతి యుతంగా సమ్మె చేస్తుంటే వాటిని పరిష్కరించకుండా అనేక రకాలుగా బెదిరింపులకు పాల్పడడం శోచనీయమన్నారు. ఈ సమ్మెలో సెక్టార్ అధ్యక్ష ,కార్యదర్శులు నాంచారమ్మ, పి.రెజీనా రాణి,సభ్యులు కే కె.లక్ష్మి ,సుజాత, సౌజన్య, విటలేశ్వరి పాల్గొన్నారు. **ప్రజాశక్తి ఉయ్యూరు :** అంగన్వాడి కార్యకర్తల చేస్తున్న సమ్మె న్యాయమైందని ప్రభుత్వాలు వెంటనే స్పందించి అంగన్వాడీ కార్యకర్తల సమస్యలు పరిష్కారం చేయాలని సిఐటియు జిల్లా కమిటీ సభ్యులు బి. రాజేష్ అన్నారు. శనివారం అంగనవాడి పోరాటానికి మద్దతుగా సంఘీ భావ, కోటి సంతకాల సేకరణ కార్యక్రమం చేపట్టారు. ఉయ్యూరు నగర పంచాయతీ పరిధిలోని పెద్ద ముఠా వర్కర్స్ యూనియన్ సభ్యులతో సంతకాల సేకరణ చేశారు. ఈ కార్యక్రమంలో సిఐటియు పెద్ద ముఠా వర్కర్స్ యూనియన్ అధ్యక్ష కార్యదర్శులతో పాటు సభ్యులు పాల్గొన్నారు.**ప్రజాశక్తి-కంకిపాడు :** కంకి పాడులో అంగన్‌వాడీ దీక్షా శిబిరాన్ని సీఐటీయూ జిల్లా అధ్యక్షులు చౌటుపల్లి రవి సందర్శించి మాట్లాడారు. అలాగే తెలుగు యువత కష్ణాజిల్లా అధ్యక్షులు దండ మూడి చౌదరి సమ్మె చేస్తున్న అంగన్వాడీలకు మధ్యాహ్న భోజనం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో సీఐటీయూ జిల్లా కమిటీ సభ్యులు తాడంకి నరేష్, ఉప్పాడ త్రిమూర్తులు, బి కీర్తి, ఉయ్యూరు మండల రైతు సంఘం అధ్యక్షులు అన్నే సుబ్బారావు, తెలుగు యువత జిల్లా నాయకులు బొర్రా వెంకట్ తెలుగుదేశం నాయకులు పులి శ్రీను, ఏపీ అంగన్వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ సిఐటియు ప్రాజెక్ట్ కమిటీ అధ్యక్షులు నళిని కుమారి, ఎం రేవతి, సెక్టార్ లీడర్ రమాదేవి, సిహెచ్ విజయలక్ష్మి, ఎం కనకరత్నం, కాళిమ్మ పాల్గొన్నారు **ప్రజాశక్తి-చల్లపల్లి.** సిఐటియు రాష్ట్ర నాయకుల పిలుపుమేరకు శనివారం సిఐటియు చల్లపల్లి మండల కార్యదర్శి మహమ్మద్ కరీముల్లా అంగన్‌వాడీలకు మద్దతుగా ఆటో యూనియన్ కార్మికులు, టాక్సీ ఓనర్స్ మరియు డ్రైవర్స్ అసోసియేషన్ యూనియన్ నాయకులు, పంచాయతీ పారిశుధ్య కార్మికుల నుండి సంతకాలను సేకరించారు. వివిధ సంఘాల నాయకులు అంగన్వాడీ కార్యకర్తలకు మద్దతు తెలిపారు. **ప్రజాశక్తి-బంటుమిల్లి** స్థానిక బస్టాండ్ సెంటర్లో అంగన్‌వాడీలు కోటి సంతకాలు చేయించి నిరసన తెలిపారు. సిఐటియు జిల్లా ఉపాధ్యక్షురాలు ధనశ్రీ, రైతు సంఘం జిల్లా కార్యదర్శి గౌరిశెట్టి నాగేశ్వరరావు, రైతు సంఘం నాయ కులు లంకదాసుల అజయ్ ఘోష్ ,సిఐటియు మండల కార్యదర్శి మాజేటి శివ, శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు. **ప్రజాశక్తి-అవనిగడ్డ :** అవనిగడ్డ ఐసిడిఎస్ కార్యాలయం ఎదుట అంగన్వాడీ కార్యకర్తలు హెల్పర్లు సమ్మెలో పాల్గొన్నారు. వీరి సమ్మెకు జిల్లా వ్యవసాయ కార్మిక సంఘం నాయకులు బండి ఆదిశేషు, ధోనే సహదేవుడు పాల్గొని అంగన్వాడీ కార్యకర్తలకు సంఘీభావం తెలిపారు. కాగా అంగన్వాడి యూనియన్ నాయకులు నిర్మల జ్యోతి, ఏ నాగమణి, కే పాములమ్మ, గాదే సుశీల, కాశీ హంస, కే విజయరాణి, ఎం సుధారాణి లు పాల్గొన్నారు.

రోడ్డు ప్రమాదంలో మహిళ మృతి

ప్రజాశక్తి-హనుమాన్‌జంక్షన్: జాతీయరహదారిపై రోడ్డు దాటేందుకు ప్రక్కన నిలబడిన మహిళను లారీ ఢీకొన్న ఘటనలో అక్కడికక్కడే మృతి చెందింది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం శనివారం ఉదయం బాపులపాడు మండలం వీరవల్లి బైపాస్ను దాటేందుకు అదే గ్రామానికి చెందిన బెజవాడ మరియమ్మ(45) రోడ్డు ప్రక్కన వేచి ఉండగా, ఏలూరు నుండి విజయవాడవైపుకు వెలుతున్న లారీ అతివేగంగా ఢీకొనడంతో జాతీయరహదారికి ఏర్పాటు చేసిన సైడ్వాల్కు తగిలి కింద పడిపోగా లారీ టైరు ఎక్కడంతో మరియమ్మ అక్కడిక్కడే మతిచెందింది. 'మతురాలు ఆమె భర్త దినసరివేతన కూలీలుగా జీవనం సాగిస్తుంటారని, అలా వెళ్లేందుకు రహదారిపై నిలబడి ఉండగా ప్రమాదంలో మహిళ మతి చెందిందని పోలీసులు తెలిపారు. లారీడ్రైవర్ అతివేగమే ప్రమాదానికి కారణమని తెలిపారు. ఘటనా స్థలానికి చేరుకున్న ఎస్సై చిరంజీవి మతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం గన్నవరం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. మతురాలి భర్త రంగారావు ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు.

పెట్రోల్ బంకులో చోరీ

సీసీ కెమెరాల్లో రికార్డ్ అయిన దశ్యం

ప్రజాశక్తి-హనుమాన్‌జంక్షన్ : చందాలు వసూలు చేసేందుకు వచ్చామని తెలిపి నగదు చోరీ చేసిన ఘటన శనివారం బాపులపాడు మండలం వీరవల్లి గ్రామం లోని పెట్రోల్బంకులో చోటు చేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం వీరవల్లిలో జాతీయరహదారి ప్రక్కన గల పెట్రోలు బంకు లో ఓ రాజకీయపార్టీ పేరుచెప్పి ఇద్దరు వ్యక్తులు అఫీసులోకి చొరబడ్డారని, ఆఫీసులోని టేబుల్పై ఉంచిన నగదును తస్కరించి వెళ్లిపోయారని బంకులో పనిచేస్తున్న మహిళ సిబ్బంది ఫిర్యాదు చేశారని పోలీసులు తెలిఆరు. వచ్చిన వారికి తమ యజమాని లేరని చెప్పినా వినకుండా అఫీసులోకి వెళ్లినట్లు, కొద్దిసేపు కూర్చుని టేబుల్పై ఉన్న 6వేల నగదును చోరీ చేసినట్లు ఫిర్యాదులో పేర్కొన్నట్లు ఎస్సై, చిరంజీవి వివరించారు. మహిళాసిబ్బంది ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసిన ఎస్సై చిరంజీవి బంకులోని సీసీ ఫుటేజీని పరిశీలించారు. త్వరలోనే చోరీచేసిన వారిని గుర్తించి తగుచర్యలు తీసుకుంటామని ఎస్సై తెలిపారు.

జూదక్రీడలు నిర్వహిస్తే చర్యలు : సిఐ

ప్రజాశక్తి-గన్నవరం : సంస్కతి, సంప్రదాయాల మేళవింపుతో కుటుంబ సభ్యులు, బంధువులందరి నడుమ జరుపుకునే ఈ సంక్రాంతి మీ జీవితాలలో నూతన వెలుగులను, సంతోషాలను నింపాలని గన్నవరం సిఐ పి. కనకారావు కోరారు. శనివారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ భోగి భోగభాగ్యాలను, సంక్రాంతి సుఖ సంతోషాలను, కనుమ కమ్మని అనుభూతులను మీకు అందించాలని, అవి మీ జీవితాంతం వెల్లివిరియాలని మనస్ఫూర్తిగా ఆశిస్తున్నట్లు చెప్పారు. సాంప్రదాయాల మేలవింపు ,పిండివంటలు కమ్మని రుచులతో పండుగను జరుపుకోవాలి కానీ అసాంఘిక జూద క్రీడల జోలికి పోవద్దు అన్నారు. పేకాట, గుండాట, చిత్తులాట, కోడిపందాలు, ఇవన్నీ చట్ట వ్యతిరేకం వీటిలో పాల్గొని కేసులలో చిక్కుకోవద్దన్నారు. **ప్రజాశక్తి-పెదపారుపూడి :** మండలంలోని ఎలమర్రు, భూషణగోళ్ళ గ్రామంలో సంక్రాంతి పర్వదినాల్లో సంప్రదాయం ముసుగులో పేకాట, కోడిపందాలు, గుండాట తదితర జూద క్రీడలు ఆడితే కఠిన చర్యలు తప్పవని ఎస్ఐ పి నాగ కళ్యాణి హెచ్చరించారు. సంక్రాంతి సందర్భంగా సంప్రదాయ క్రీడలను మాత్రమే నిర్వహించాలని, ఎవరైనా జూద క్రీడలు నిర్వహించినా, ఆడినా చర్యలు తీసుకుంటామన్నారు.

నిరుపేదలకు అన్నదానం

ప్రజాశక్తి-గుడ్లవల్లేరు : స్థానిక లైన్స్ సేవా భవనం నందు శనివారం లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో వల్లభనేని అచ్యుతరామయ్య జ్ఞాపకార్థం వారి కుటుంబ సభ్యుల సహకారంతో వందమంది నిరుపేదలకు అన్నదాన కార్యక్రమం నిర్వహించినట్లు అధ్యక్షులు బొర్రా నాగేశ్వరరావు తెలిపారు.ఈ కార్యక్రమంలో లయన్స్ ప్రతినిధులు జాస్తి సుబ్రహ్మణ్యేశ్వర రావు సూర్పనేని పరం ధామయ్య లయన్ జంగం మోహన్ రావు, గుమ్మడి రామకష్ణ నిమ్మగడ్డ శశికళ, కోశాధికారి మెరుగు పెరుమాళ్ పాల్గొన్నారు.

చంద్రశేఖర్‌కు సీటు కేటాయించాలని నిరసన

ప్రజాశక్తి-కంకిపాడు : ఆంధ్రప్రదేశ్ కమ్మ కార్పొరేషన్ చైర్మన్ తుమ్మల చంద్రశేఖర్ అలియాస్ బుడ్డిని పెనమలూరు నియోజకవర్గ సమన్వయకర్తగా నియమించాలని కోరుతూ వైఎస్ఆర్సిపి కార్యకర్తలు కంకిపాడులో బైక్ ర్యాలీ చేసి రాస్తారోకో నిర్వహించారు. స్థానికేతరుడు జోగి రమేష్ సీటు ఇవ్వటంపై మరొకసారి ఆలోచించాలని విజ్ఞప్తి చేశారు. వైసిపి పెట్టినప్పుడు నుంచి పార్టీ కోసం పనిచేసి పార్టీకి విధేయులుగా ఉన్న తుమ్మల చంద్రశేఖర్‌కు పెనమలూరు ఎమ్మెల్యే సీటు కేటాయించాలని డిమాండ్ చేశారు. రాష్ట్ర బుడ్డి యువసేన అధ్యక్షులు కొప్పురాజు సురేష్, నగర కార్పొరేషన్ డైరెక్టర్ నక్క శ్రీనివాసరావు, కంచర్ల వెంట్రామయ్య, తోకల ఉమా నాగేంద్ర పాల్గొన్నారు

బసవయ్య మృతికి సంతాపం

ప్రజాశక్తి-గుడ్లవల్లేరు : అంగన్వాడీ యూనియన్ నాయకురాలు నెహ్రూనగర్‌కు చెందిన ఎమ్.మంజుల తండ్రి బి.బసవయ్య మతి పట్ల సిపిఎం నాయకులు బి.వి.శ్రీనివాసరావు, సిఐటియు మండల అధ్యక్షురాలు పి.జయలక్ష్మి, కెవిపిఎస్ మండల అధ్యక్షులు మేకల ఏసురత్నంలు శనివారం ప్రగాఢ సానుభూతి తెలిపారు. అంగన్వాడీ యూనియన్ నాయకులు వి.వాణి, టి.విజయకుమారి, జి. రజనీపద్మజ, జి.శాంతి, వి.మౌనిక గ్రేస్, ఎమ్.నాగరాజకుమారి, పి.జయలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

ధాన్యం కొనుగోలుకు రైతుల రాస్తారోకో

వక్కలగడ్డలో ఆందోళన చేస్తున్న రైతులు

ప్రజాశక్తి-చల్లపల్లి : ధాన్యం కొనుగోళ్ళలో జాప్యంపై రైతులు ఆగ్రహం వ్యక్తం చేశారు. చల్లపల్లి మండలం వక్కలగడ్డలో ప్రధాన రహదారిపై శనివారం రైతులు రాస్తారోకో నిర్వహించారు. ధాన్యం కొనుగోలు ప్రక్రియలో అధికారుల తీరు రైతులను అవమానపరిచేలా ఉందని ఆగ్రహం వ్యక్తం చేశారు. జిపిఎస్ ఫోటోలు తీయటంలో రెవెన్యూ సిబ్బంది నిర్లక్ష్యహించడం వలన ధాన్యం దిగుబడి జరగటం లేదు అని రైతులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఫోటోలు ఉంటేనే ధాన్యం దిగుబడి చేసుకుంటామని మిల్లర్లు అంటున్నారు. రెవెన్యూ అధికారులు షిఫ్ట్ వారిగా పని చేయటం, సైట్ పనిచేయట్లేదని నిర్లక్ష్యంగా సమాధానం చెప్పడంతో రైతుల మండిపడుతున్నారు. ధాన్యం కొన్న వెంటనే సొమ్ము చెల్లించాలని, బాధ్యత సక్రమంగా నిర్వహించని అధికారులను, సిబ్బందిని సస్పెండ్ చేయాలని డిమాండ్ చేశారు. రాస్తారోకోతో ట్రాఫిక్ భారీగా నిలిచిపోవటంతో చల్లపల్లి సీఐ నాగప్రసాద్, చల్లపల్లి, ఘంటసాల ఎస్ఐలు చినబాబు, శ్రీనివాసు వక్కలగడ్డ చేరుకుని రైతులతో మాట్లాడి రాస్తారోకో విరమింప చేశారు. సమస్య పరిష్కారం కోసం సంబంధిత అధికారులతో చర్చించారు. ఈ కార్యక్రమంలో రైతు సంఘం నాయకులు హనుమాన్ల సురేంద్రనాథ్ బెనర్జీ, గుత్తికొండ రాము, మల్లంపాటి చైతన్య మొవ్వ సుధాకర్, దాసరి పిచ్చేశ్వర రావు, తదితరులు పాల్గొన్నారు.

శారదాయిపేటలో 'జయహో బిసి'

ప్రజాశక్తి-గూడూరు : గూడూరు మండలం శారదయిపేట గ్రామంలో శనివారం పార్టీ నాయకుడు బొర్రా శ్రీను ఇంటి ప్రాంగణంలో జయహెూ బిసి సభ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా పాల్గొన్న టీడీపీ పెడన నియోజకవర్గ ఇంఛార్జి కాగిత కృష్ణప్రసాద్ మాట్లాడుతూ బీసీలకు టిడిపి ప్రాధాన్యత ఇచ్చిందన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర పార్టీ కార్యదర్శి కొనకళ్ళ బుల్లయ్య,సోదరబోయిన ఏడుకొండలు, మండల పార్టీ అధ్యక్షులు పోతన స్వామి, పరసా సూర్యనారాయణ, మాజీ ఎంపీపీ కాసగాని శ్రీనివాసరావు, కట్ట మునేశ్వరరావు, గోపి నాగబాబు, ఎంపీటీసీ సభ్యురాలు గంజాల చింతలమ్మ పాల్గొన్నారు.

విద్యార్థులకు భోగిపళ్లు పోస్తున్న కార్పొరేటర్ నరేంద్ర

భవిత్ స్పెషల్ నీడ్ చైల్డ్ డెవలప్మెంట్ సెంటర్లో సంక్రాంతి సంబరాలు

ప్రజాశక్తి - భవానీపురం : భవానీపురం 39వ డివిజన్‌లోని ఆర్‌టిసి వర్క్ షాప్ రోడ్డు ఆర్‌కె పబ్లిక్ స్కూల్ సమీపంలోని భవిత్ స్పెషల్ నీడ్ చైల్డ్ డెవలప్మెంట్ సెంటర్‌లో సంక్రాంతి సంబరాలు శనివారం ఘనంగా నిర్వహించారు. భవిత్ స్పెషల్ నీడ్ చైల్డ్ డెవలప్మెంట్ సెంటర్‌లో విద్యార్థులకు భోగిపళ్లు పోసి సంక్రాంతి పండుగ విశిష్టతను చాటిచెప్పారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా స్థానిక 39వ డివిజన్ కార్పొరేటర్ గుడివాడ నరేంద్ర రాఘవ పాల్గొని చిన్నారులకు భోగిపళ్లు పోశారు. అనంతరం కార్పొరేటర్ నరేంద్ర రాఘవ మాట్లాడుతూ భవానీపురంలో మానసిక బుద్ధి మాంద్యం కలిగిన విద్యార్థుల కోసం ఇటువంటి స్కూల్ ఏర్పాటు చేసి వారికి విద్యాబుద్ధులు అందించడం సంతోషదాయకమన్నారు. స్కూల్ ప్రిన్సిపాల్ జె.సునీత మాట్లాడుతూ భవిత్ స్పెషల్ నీడ్ చైల్డ్ డెవలప్మెంట్ సెంటర్ స్కూల్‌లో ప్రతి పండుగను సెలబ్రేట్ చేస్తూ విద్యార్థుల్లో ఉత్సాహం నింపుతూ, వారికి అవసరమైన విద్యాబుద్ధులు నేర్పుతున్నామని తెలిపారు. సెంటర్‌లో స్పీచ్ థెరపీ, ఫిజియోథెరపీ, ఆక్యుపేషన్ థెరపీ, ఇతర సేవలు అందిస్తున్నట్లు తెలిపారు. భవానీపురం ప్రాంతంలో ఉన్న మానసికంగా బలహీనంగా ఉన్న విద్యార్థులు, తల్లి తండ్రులు స్కూల్‌ను సంప్రదించాలని కోరారు. వివరాలకు ప్రిన్సిపాల్ జె.సునీత 9985951397 నంబర్‌ను సంప్రదించాలని కోరారు. సిబ్బంది, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

సెలవుల్లో తరగతులు నిర్వహిస్తున్న వారిపై చర్యలు తీసుకోవాలి: ఎస్ఎఫ్ఐ

ప్రజాశక్తి - ఎడ్యుకేషన్ : ప్రభుత్వ నిబంధనలు పాటించకుండా సంక్రాంతి సెలవుల్లో తరగతులు నిర్వహిస్తున్న కళాశాల యాజమాన్యల పై చర్యలు తీసుకోవాలని ఎస్ఎఫ్ఐ ఎన్టీఆర్ జిల్లా కార్యదర్శి సిహెచ్.వెంకటేశ్వరరావు ప్రభుత్వ అధికారులను కోరారు. ప్రభుత్వ సంక్రాంతి సెలవులను అన్ని కళాశాలకు ప్రకటించిన కొన్ని కళాశాలలు మాత్రం ప్రభుత్వ నిబంధనలను పాటించకుండా యథావిధిగా కళాశాలలను నడుపుతున్న నేపథ్యంలో ఆయన మాట్లాడారు. సెలవు రోజుల్లో తరగతులు నిర్వహిస్తున్న కొన్ని కళాశాలల వద్ద ఆందోళన చేయగా విద్యార్థులకు సెలవులు ఇచ్చినట్లు ఆయన తెలిపారు. పరీక్షల పేరుతో విద్యార్థులకు సంక్రాంతి సెలవులు ఇవ్వకుండా ఉదయం 7 గంటల నుంచి సాయంత్రం 8 గంటల వరకు చైతన్య, నారాయణ, ఇతర విద్యాసంస్థలు విద్యార్థులకు ఇష్టానుసారంగా తరగతులు నిర్వహిస్తున్నారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ నాయకులు ఎం.సోమేశ్వరరావు, టి.కుమార స్వామి, మనోజ్ పాల్గొన్నారు.

నేడు భోగి మంటలతో యుటిఎఫ్ నిరసన

ప్రజాశక్తి - ఎడ్యుకేషన్ : ఉద్యోగ, ఉపాధ్యాయుల సమస్యలు పరిష్కారం కోరుతూ ఈనెల 14వ తేదీన బోగి మంటల్లో ప్రభుత్వ వైఖరి దహనం చేయాలని కోరుతూ యుటిఎఫ్ ఎన్‌టిఆర్ జిల్లా శాఖ అన్ని మండల శాఖలకు పిలుపునిచ్చినట్లు యుటిఎఫ్ ఎన్‌టిఆర్ జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శిలు కె.శ్రీనివాసరావు, సుందరయ్య ఒక ప్రకటనలో తెలిపారు. ప్రభుత్వంలో భాగమైన ఉద్యోగ, ఉపాధ్యాయులను శత్రువులుగా చూస్తూ తమకు రావాల్సిన బకాయిలను సైతం ప్రభుత్వం వాడుకుని బకాయిలు అడిగినందుకు తిరిగి ఉద్యోగ ఉపాధ్యాయులపైనే అక్రమ కేసులను పెడుతున్నారన్నారు. ఉద్యోగుల పక్షపాతం అని మోసపూరిత మాటలు చెపుతున్న ప్రభుత్వ వైఖరికి నిరసనగా ఆదివారం ఉదయం 6 గంటలకు పాల్గొని ప్రతి ఒక్కరూ భోగి మంటల్లో ప్రభుత్వ వైఖరి పేపర్ కటింగ్‌లు, ప్రకటనలు వేసి నిరసన తెలియచేయాలన్నారు.

చంద్రబాబు అవినీతిపై సిబిఐ విచారణ చేపట్టాలి

వైసిపి రాష్ట్ర నాయకులు ఆకుల శ్రీనివాస్

మాట్లాడుతున్న ఆకుల శ్రీనివాస్ కుమార్

ప్రజాశక్తి - భవానీపురం : పోలవరం ప్రాజెక్టులో అవినీతికి పాల్పడ్డ మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబు, మాజీ మంత్రి దేవినేని ఉమాల అవినీతిపై సిబిఐ విచారణ చేయాలని వైసిపి రాష్ట్ర నాయకులు ఆకుల శ్రీనివాస్ కుమార్ డిమాండ్ చేశారు. శనివారం భవానీపురంలోని తన కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. గత టిడిపి పాలనలో పోలవరం, పట్టిసీమ లాంటి ప్రాజెక్టుల్లో జరిగిన పనుల్లో కోట్ల రూపాయలు చంద్రబాబు కుటుంబ సభ్యులు దోచుకున్నారని ట్రాన్స్ ట్రాయ్ కంపెనీ అధినేత, టిడిపి నాయకులు రాయపాటి రంగారావు చేసిన వ్యాఖ్యల ఆధారంగా సిబిఐ ఎంక్వైరీ విచారణ చేపట్టాలని డిమాండ్ చేశారు.

17న శాంసంగ్ గెలాక్సీ ఆవిష్కరణ

ప్రజాశక్తి - విజయవాడ అర్బన్ : శాంసంగ్ గెలాక్సీ స్మార్ట్‌ఫోన్ ఈనెల 17వ తేదీన శాంసంగ్ ఎలక్ట్రానిక్స్ ద్వారా మార్కెట్లోకి రానుందని సంస్థ ప్రతినిధి కె.ప్రతాప్ కుమార్ ఒక ప్రకటనలో తెలిపారు. ఎప్పటికపుడు యువత కోసం స్మార్ట్‌ఫోన్లను అందించడంలో అగ్రగామిగా ఉన్న శాంసంగ్ కొత్త తరం గెలాక్సీ అన్‌ప్యాక్డ్ పేరుతో తీసుకువస్తున్నట్లు తెలిపారు. ఇప్పటికే ఎంతో మంది గెలాక్సీ స్మార్ట్‌ఫోన్ పట్ల ఎదురుచూస్తున్నారని ఆయా ఎలక్ట్రానిక్స్ షోరూమ్‌లలో ముందస్తు బుకింగ్స్ కూడా ప్రారంభించారని తెలిపారు. అత్యాధునిక ఫీచర్లతో అందరికీ ఆకట్టుకుంటుందని తెలిపారు.

అంబరాన్నంటుతున్న సంక్రాంతి సంబరాలు

ప్రజాశక్తి - జగ్గయ్యపేట: మండలంలోని షేర్ మహమ్మద్ పేట గ్రామంలో సంక్రాంతి పండగ సందర్భంగా 'సంక్రాంతి ఆటలు యువజన మైత్రికి బాటలు' అనే నినాదంతో 40 సంవత్సరాలుగా గ్రామంలో డివైఎఫ్ఐ, ఎస్ఎఫ్ఐ, ఆవాజ్, ప్రజానాట్యమండలి సంయుక్తాధ్వర్యంలో గ్రామస్థాయి ఆటల పోటీలు ముమ్మరగా కొనసాగుతున్నాయి. ఈ నెల 5న ప్రారంభమైన ఆటలు క్రికెట్, షటిల్, చెస్, క్యారమ్స్ పాటలు పోటీలు జరగ్గా శనివారం వ్యాసరచన నిర్వహించారు. భోగి పండుగ రోజు కబడ్డీ, సంక్రాంతి పండగ రోజు ముగ్గులు, రన్నింగ్, సైకిల్ స్లో, మోకులాగుడు, మ్యూజికల్ చైర్స్, చిన్నపిల్లలకు రన్నింగ్ వంటి పోటీలు నిర్వహించి ఈ నెల 15వ తేదీ రాత్రి సంక్రాంతి పండుగ సందర్భంగా ఈ పోటీల్లో గెలుపొందిన విజేతలకు బహుమతి ప్రదానం చేయడం జరుగుతుందని ప్రజాసంఘాల నాయకులు ఎస్.రామనాథం, షేక్ గౌస్ మియా, షేక్ బడే మియా, కె రవికుమార్, తదితరులు తెలిపారు.

ముగ్గుల పోటీలు

మైలవరం : సంక్రాంతి పర్వదినాన్ని పురస్కరించుకొని మైలవరం గాయత్రి లలితా బ్రాహ్మణ మహిళా సంఘం ఆధ్వర్యంలో శనివారం మైలవరంలో మహిళలకు ముగ్గులు పోటీలు నిర్వహించి విజేతలకు బహుమతులు అందజేశారు. మారుతి, రాధాకష్ణ, శివ పాల్గొన్నారు.

బరులు సిద్ధం : సంక్రాంతి పర్వదినాన్ని పురస్కరించుకొని 3 రోజులపాటు కోడిపందాలు నిర్వహించేందుకు మైలవరం నియోజకవర్గంలోని జి.కొండూరు, మైలవరం మండలాల్లో పలు గ్రామాల్లో బరులు సిద్ధం చేస్తున్నారు. మైలవరం మండలంలోని మైలవరం, మురుసుమల్లి, చంద్రగూడెం, పొందుగల, వెల్వడం, తదితర గ్రామాల్లో కోడి పందాలు నిర్వహించేందుకు మామిడి తోటలో బర్లు ఏర్పాటు చేస్తున్నారు. కోడిపందాలతో పాటు కోసాట, ఏనుగు పులి, పలు రకాల జూద క్రీడలు నిర్వహించేందుకు బరులు సిద్ధం చేస్తున్నారు. ముందుగా పోలీసు వారు హెచ్చరికలు చేసినప్పటికీ వారి హెచ్చరికలను బేఖాతార్ చేస్తూ పందాలను నిర్వహించేందుకు ఏర్పాట్లు చేస్తుండటం గమనార్హం. తెలంగాణ నుండి కూడా పందాల కోసం జూదరులు రానున్నట్లు సమాచారం.

పొట్టేళ్ల పోటీలు ప్రారంభం...

కంచికచర్ల : కంచికచర్ల మండలం గండేపల్లి గ్రామంలో సంక్రాంతి సంబరాలు పురస్కరించుకొని వైసిపి నాయకులు పరిటాల రామకోటేశ్వరరావు, నల్లిబోయిన తిరుమలరావు ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన నాటు పొట్టేళ్ల పందాలను నందిగామ ఎమ్మెల్యే డాక్టర్ మొండితోక జగన్ మోహన్ రావు, ఎమ్మెల్సీ డాక్టర్ మొండితోక అరుణ్ కుమార్ శనివారం ప్రారంభించారు.. అనంతరం గ్రామస్తులతో కలిసి కొద్దిసేపు పొట్టేళ్ల పందాలను వీక్షించారు.

మన ఊరు-మన ఆట

రెడ్డిగూడెం : సంక్రాంతి పండుగ పురస్కరించుకొని జనసేన పార్టీ అధ్యక్షులు కొణిదల పవన్ కళ్యాణ్ ఆదేశాల మేరకు జనసేన రెడ్డిగూడెం మండల అధ్యక్షులు చాపలమడుగు కాంతారావు అధ్యక్షతన, మైలవరం నియోజకవర్గ ఇన్చార్జ్ అక్కల రామ్మోహనరావు గాంధీ, పెన్నా రీజనల్ కోఆర్డినేటర్ విజయలక్ష్మి , ఉమ్మడి కష్ణాజిల్లా ఉపాధ్యక్షులు శ్రీకాంత్, ఉమ్మడి కష్ణాజిల్లా కార్యదర్శి లక్ష్మీ, టిడిపి కష్ణా జిల్లా ఉపాధ్యక్షులు విజయ్‌బాబు జనసేన నాయకులు పాములపాటి సుందర రామిరెడ్డి పర్యవేక్షణలో శనివారం రెడ్డిగూడెం మండలంలో మండల స్థాయి ముగ్గుల పోటీలు నిర్వహించారు. విజేతలకు బహుమతు లందజేశారు.

200 మందితో ముగ్గుల ప్రదర్శన

వత్సవాయి : మండల కేంద్రమైన వత్సవాయి గ్రామంలో గాంధీ విగ్రహం సెంటర్లో సుజనా ఫౌండేషన్ వారి ఆధ్వర్యంలో వత్సవాయి మండల టిడిపి అధ్యక్షులు వడ్లమూడి రాంబాబు అధ్యక్షతన సంక్రాంతి పండుగ రంగవల్లుల పోటీలు నిర్వహించారు. ఈ పోటీల్లో మహిళలు సుమారు 200 మంది పాల్గొని ముగ్గులు వేశారు. విజేతలకు పొలిట్ బ్యూరో సభ్యులు తొండపు దశరథ జనార్ధన్, టిడిపి జాతీయ కోశాధికారి శ్రీరాం రాజగోపాల్ తాతయ్య, జిల్లా టిడిపి కార్యనిర్వాహక కార్యదర్శి జొన్నలగడ్డ రాధాకృష్ణమూర్తి అంగన్వాడీ, డ్వాక్రా రాష్ట్ర అధ్యక్షురాలు ఆచంట సునీత, తదితరులు బహుమతులందజేశారు. **వన్‌టౌన్ :** పాతబస్తీలోని కాకరపర్తి భావనారాయణ కళాశాలలో శనివారం సంక్రాంతి సంబరాలు సందడిగా జరిగాయి. రెండు రోజుల పాటు జరిగిన వేడుకల్లో విద్యార్థినులు, సిబ్బంది ఉత్సాహంగా పాల్గొని సందడి చేశాయి. రెండో రోజు వేడుకలను కళాశాల పాలకవర్గ కోశాధికారి అన్నం రామకృష్ణారావు ప్రారంభించారు. కళాశాల ఉమెన్స్ స్టడ్ సెంటర్, ఇన్నర్‌వీల్ క్లబ్ సంయుక్త ఆధ్వర్యంలో సందడిగా నిర్వహించారు. తొలుత చిన్నారులకు భోగి పండ్లు పోసి అందరూ ఆశీస్సులందించారు. పండితులు సైతం వేద ఆశీస్సులను అందించారు. అక్కడి నుంచి గంగిరెద్దుల విన్యాసాలు ఆకట్టుకున్నాయి. బసవన్నలతో గంగిరెద్దుల కళాకారులు తమ వాయిద్యాలతో పాటలు పాడుతూ వాటితో పలు ఆటలు ఆడించారు. హరిదాసు సందడి చేశారు. ప్రిన్సిపాల్ డాక్టర్ నారాయణరావు భోగి మంటలను వెలిగించారు. విద్యార్థినులు కోలాట విన్యాసాలతో ఆకట్టుకున్నారు. సంప్రదాయ వస్త్రధారణ పోటీల్లో విద్యార్థినులు హల్‌చల్ చేశారు. అదేవిధంగా విద్యార్థులు పండివంటలతో అలరించారు. కళాశాల కార్యదర్శి తూనికుంట్ల శ్రీనివాసు, ప్రిన్సిపాల్ డాక్టర్ వి.నారాయణరావు మాట్లాడారు. కళాశాల వైస్ ప్రిన్సిపాల్స్ డాక్టర్ ఎం.వెంకటేశ్వరరావు, పీఎల్ రమేష్, ఇన్నర్‌వీల్ క్లబ్ కన్వీనర్లు కరింబీర్‌కౌర్ పాల్గొన్నారు.

కంచికచర్లలో పొట్టేళ్ల పోటీలు

రెడ్డిగూడెం

మైలవరంలో సిద్ధమైన బరులు

సాంప్రదాయ రుచులు చెర్రీస్ ప్రత్యేకత

ప్రజాశక్తి - విజయవాడ అర్బన్ : చెర్రీస్ స్వీట్ అంటే సాంప్రదాయ రుచులకు పెట్టింది పేరని, దీర్ఘకాలికంగా ప్రజాదరణ పొందుతూ దేశ విదేశాల్లో ప్రత్యేకతను సంతరించుకున్నదని క్వాలిటీ - కాంటిటీలో రాజీలేకపోవడమేనని చెర్రీస్ మేనేజింగ్ పార్టనర్ తుమ్మల రజనీకాంత్ తెలిపారు. ఈసందర్భంగా ఆయన ప్రజాశక్తితో మాట్లాడుతూ స్వచ్ఛమైన నేతితో సంప్రదాయ వంటకాలైన అరిశెలు, చక్రాలు, బొబ్బట్లు, కజ్జికాయలు ఇలా అనేక రుచులు సంక్రాంతి, దీపావళి, దసరా పండులకు ప్రత్యేకంగా తయారుచేసి ఆర్డర్లపై అందిస్తున్నామని తెలిపారు. 2024 సంవత్సరం నుండి టర్కీ దేశంలో అత్యంత ప్రాచుర్యం పొందిన బకలవా స్వీట్‌ను కస్టమర్లకు అందిస్తున్నామని తెలిపారు. ప్రస్తుతం ఈస్వీటు ముంబాయి, హైదరాబాద్ నుండి వస్తుందన్నారు. అయితే సొంతంగా అక్కడ నుండి వంటవారిని తీసుకువచ్చి తయారుచేసి అందిస్తు న్నామని తెలిపారు. బకలవ స్వీట్ చాలా బాగుంటుందన్నారు.

ప్యాకింగ్ ప్రత్యేకత : స్వీట్ కొత్త తరహాలో ప్యాకింగ్ చేసి అందిస్తున్నందున ఆదరణ పెరుగుతుందన్నారు. ఆస్ట్రేలియా, ఇంగ్లాండ్, అమెరికా దేశాలకు ప్రత్యేకమైన పద్ధతిలో బైట్స్, ఫ్లోరెంటైన్ స్వీట్స్ తయారుచేసి పంపిస్తున్నామని తెలిపారు. వాటిలో బాద్ రాఖీ, బాదమ్ హనీ, లైట్ చాక్లెట్, డిలైట్ వంటివి విదేశీ ప్రజల ఆదరణ పొందుతుందన్నారు. శుభకార్యాలకు ప్రత్యేక ప్యాకేజీతో కస్టమర్లు కోరుకున్న విధంగా అందిస్తున్నామని తెలిపారు. నేటియువతకు వారి ఆహార అభిరుచులకు అనుగుణంగా బర్కాస్ రెస్టారెంట్‌లో ఒకేసారి 80 మందికి సదుపాయం కలిగించి చక్కటి రుచులతో అందిస్తున్నామని తెలిపారు. ఇందులో మటన్, ప్రాన్స్, చికెన్ వింగ్స్, ఫిష్ బిరియానీ ప్రత్యేక పద్ధతులలో అందిస్తున్నామని తెలిపారు. ఇండియన్ ఐటెమ్స్ అయిన స్నాక్స్, వెజ్, నాన్‌వెజ్ సూప్స్, పుల్కా , కర్రీస్, రెస్టారెంట్‌లలో అందిస్తున్నామని తెలిపారు.

కార్యకర్తలే నా ధైర్యం

● వైసిపి పెడన ఇన్చార్జి ఉప్పాల రాము

సమావేశంలో మాట్లాడుతున్న ఉప్పాల రాము

ప్రజాశక్తి-పెడన : నియోజవర్గంలోని కార్యకర్తలే నా ధైర్యం, వారు చూపించిన బాటలోని నడుస్తానని వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ పెడన ఇన్చార్జి ఉప్పాల రాము అన్నారు. శనివారం పట్టణ పరిధిలోని ఆయన కార్యాలయంలో కార్యకర్త సమావేశాన్ని నిర్వహించారు. ఈ సమావేశానికి జిల్లా పరిషత్ చైర్మన్ ఉప్పల హారిక ముఖ్య అతిథిగా విచ్చేశారు. నియోజకవర్గంలోని పెడన మున్సిపాలిటీ మునిసిపాలిటీ పెడన, గూడూరు, బంటుమిల్లి, కత్తివెన్ను మండలంలోని కార్యకర్తలు, దిగువ శ్రేణి నాయకులు అత్యధిక సంఖ్యలో పాల్గొన్నారు. ఈ సంద ర్భంగా ఉప్పాల రాము మాట్లాడుతూ రానున్న ఎన్నికల్లో తన విజయానికి కార్యకర్తలు సహకరించాలన్నారు. కార్యకర్తల ఆర్థిక స్థితిగతులు తెలుసుకొని త్వరలోనే వారికి మెరుగైన సౌకర్యాలు కల్పించేందుకు ప్రయత్నిస్తానన్నారు. దాదాపు 13 ఏళ్లుగా పార్టీకి కార్యకర్తల అండతో ఎనలేని సేవలు చేశామన్నారు. 8 సంవత్సరాలు ప్రతిపక్షంలో ఉండగా అనేక ఇబ్బందులు ఎదుర్కొన్నామన్నారు. కష్టం విలువ తెలిసిన వాడినని రానున్న ఎన్నికల్లో గెలిచిన వెంటనే కార్యకర్తలకు భరోసాగా ఉంటానని అభయమిచ్చారు. కార్యకర్తల అండదండలతో ప్రతిపక్షంలో ఉండగానే పెడన మున్సిపల్ చైర్మన్, అలాగే పెడన మండల పరిషత్ చైర్మన్ పదవులను సాధించుకున్నామన్నారు. అప్పటి అధికార పార్టీ అయినా టిడిపి ఆయన తండ్రి రాంప్రసాద్‌పై దాదాపు రెండు వందల పైగా వివిధ సెక్షన్ల పేరుతో కేసులు పెట్టారన్నారు. నియోజకవర్గంలో ఉన్న 88 పంచాయతీలకు ఆయా సర్పంచ్‌లు, కార్యకర్తలు, అలాగే మున్సిపాలిటీలోని కౌన్సిలర్లు, కార్యకర్తలు తనకు సహకరించాలని విజ్ఞప్తి చేశారు. జిల్లా పరిషత్ చైర్మన్ ఉప్పల హారిక మాట్లాడుతూ జిల్లా పరిషత్ నుంచి ఎనిమిది కోట్ల రూపాయలను నిధులను నియోజక వర్గానికి కేటాయిస్తున్నట్లు చెప్పారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ కటకం నాగ కుమారి, రాష్ట్ర ఫైనాన్స్ కార్పొరేషన్ డైరెక్టర్ కారుమంచి నాగేశ్వరరావు, ఆయా మండలాల అధ్యక్షులు,జిల్లా పరిషత్ సభ్యులు, మార్కెట్ యార్డ్ చైర్మన్లు, సర్పంచులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

సంక్రాంతి వెలుగులు నింపాలి : కలెక్టర్

ప్రజాశక్తి కలక్టరేట్ (కృష్ణా) : సంక్రాంతి పండుగ పురస్కరించుకొని జిల్లా ప్రజలందరికీ జిల్లా కలెక్టర్ పి.రాజాబాబు ఒక ప్రకటనలో శుభాకాంక్షలు తెలిపారు. ఈ సంక్రాంతి ప్రజలందరి జీవితాల్లో సరి కొత్త వెలుగులు నింపాలని, ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాల ఫలాలు పొంది అందరూ సుఖ సంతోషాలతో ఉండాలని కలెక్టర్ ఆకాంక్షించారు.

సిఎంఆర్ఎఫ్ చెక్కు అందజేత

ప్రజాశక్తి-హనుమాన్‌జంక్షన్ :సిఎం రిలీఫ్ ఫండ్ పేదలకు వరమని వైసీపీ మండల అధ్యక్షుడు నక్క గాంధీ అన్నారు. బాపులపాడు మండలం మల్లవల్లి గ్రామానికి చెందిన దేవరపల్లి సంతోష్ రావు బ్రెయిన్ స్ట్రోక్, పక్షవాతం ఆస్పత్రుల్లో చికిత్స పొందుతున్నాడు. ఎమ్మెల్యే వంశీ సహకారంతో మంజూరైన 70,000వేల సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కును జంక్షన్లోని వైఎస్ఆర్పిపి కార్యాలయంలో కన్వీనర్ శేషగిరిరావు ఎంపీపీ నగేష్ లతో కలిసి సంతోష్ రావు కుటుంబ సభ్యులకు అందజేశారు.అనంతరం ఆయన మాట్లాడుతూ వైసీపీ ప్రభుత్వం వచ్చాక ఎంతో మంది పేదలు కార్పొరేట్ వైద్యం చేసుకుంటున్నారని చెప్పారు. ముఖ్యమంత్రి వైయస్ జగన్ మోహన్ రెడ్డి పేదల ఆరోగ్యానికి పెద్దపీట వేస్తున్నట్లు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జడ్పీటీసీ కోమరవల్లి గంగా భవాని,క్రిస్టియన్ మైనారిటీ సెల్ కష్ణా జిల్లా అధ్యక్షులు పోలిమెట్ల జైరాజ్, ప్రధాన కార్యదర్శి కొమరవల్లి కిరణ్ మూర్తి,సర్పంచ్ సరిపల్లి కమలాబాయ్ తదితరులు పాల్గొన్నారు.

నిత్యావసరాలు అందిస్తున్న దృశ్యం

నిత్యావసరాలు అందజేత

ప్రజాశక్తి-మచిలీపట్నంరూరల్ : సంక్రాంతి పండగ సందర్భంగా రుద్ర హస్తా ఫౌండేషన్ తరఫున ఫౌండర్ అండ్ చైర్మన్ ఆమంచి లక్ష్మీ ప్రవంతి శనివారం మచిలీపట్నం యానాదులు కాలనీలో 100 కుటుంబాలకి నెలకి సరిపడా నిత్యావసర సరుకులు బియ్యంతో పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆమెను మాట్లాడుతూ గత 12 సంవత్సరాలుగా తాను ఎంతోమందికి సేవ చేశానని, పేద ప్రజలకు పిల్లలకి సేవ చేయాలనే మంచి ఉద్దేశంతో తనకు పిల్లలు కూడా వద్దు అనుకుని చదువుకోలేని పేద విద్యార్థుల్ని దత్తత తీసుకుని చదివిస్తున్నానన్నారు. ఇప్పటివరకు 1500 కు పైగా పేదవారికి తన సొంత ఖర్చుతో ఆపరేషన్ చేయించానని, 1000 మందికి పైగా విద్యార్థులు దత్తత తీసుకుని తన సొంత ఖర్చులతో చదివిస్తున్నానన్నారు. మచిలీపట్నంలో సంక్రాంతి పండుగ అందరూ ఆనందంగా జరుపుకోవాలని, యానాదులు కాలనీని దత్తత తీసుకుంటానని అన్నారు. ఈ కార్యక్రమం లో కాళింగి శివ, వేపాశెట్టి విజయ్, వేపాశెట్టి రాము, తోట రవి, ఏనుగు సాగర్,గరికపాటి ఆంజనేయులు, మరీదు నాని, పిప్పల వెంకటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

శ్రీనివాస్ మృతి ఆక్వా రంగానికి తీరని లోటు

తలశిల శ్రీనివాస్ కు నివాళులర్పిస్తున్న సిపిఎం నేతలు

ప్రజాశక్తి-చల్లపల్లి : తలశిల శ్రీనివాస్ మరణం ఆక్వా రంగానికి తీరని లోటని పలువురు వక్తలు అన్నారు. ప్రముఖ పారిశ్రామిక వేత్త, సాగర్ ఆక్వా ఇండస్ట్రీస్ యజమాని తలశిల శ్రీనివాస్ సంస్మరణ సభ శనివారం స్థానిక చంద్ర రాజేశ్వరరావు వికాస కేంద్రంలో నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ రాజకీయ, సామాజిక, వ్యాపార రంగంలో మంచి పట్టు ఉన్న వ్యక్తి అని అన్నారు. కర్షక, కార్మికుల అభివృద్ధికి ప్రణాళికలు సిద్ధం చేసి వారి అభి వద్ధికి కషి చేసిన మహా వ్యక్తి అన్నారు. ఆప్యాయత, అనురాగం తో అందరిని చిరునవ్వు తో పాలకరించే వ్యక్తి అని ఆయన సేవలు కొనియాడారు. రైతులచే ఇండస్ట్రీ ఏర్పాటు చేసిన ఘనత ఆయనకే దక్కిందన్నారు. నాగాయాలంక నుండి చల్లపల్లి వచ్చి ఆక్వా ఇండస్ట్రీ స్థాపించి చల్లపల్లి పరిసర ప్రాంతాల అభివృద్ధికి కషి చేయడంతో పాటు ఎందరో కార్మికులకు జీవనోపాధి కల్పించారని సిపిఎం మండల పార్టీ కార్యదర్శి యద్దనపూడి మధు అన్నారు. తొలుతగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. సిపిఎం పార్టీ నాయకులు మహమ్మద్ కరీముల్లా, బాబురావు, వెంకటేశ్వరరావు, టీడీపీ నాయకులు వై.శ్రీనివాసరావు,కోనేరు బలరాం, ముమ్మనేని రాజకుమార్, ఎం. జగన్మోహనరావు, సిహెచ్. రాజారావు, తలశిల కషమోహన్, సబ్బినేని బోస్, గొల్లపూడి కోటేశ్వరరావు, శ్రీధర్, తదితరులు ఆయన కు నివాళులు అర్పించి, కుటుంబ అసభ్యులకు సానుభూతి తెలిపారు. అనంతరం శ్రీనివాస్ సేవలను కొనియాడారు.

టిడిపిలో పలువురు చేరిక

ప్రజాశక్తి-పెదపారుపూడి : పెదపారుపూడి మండలం యలమర్రు గ్రామంలో ఎస్సీ సామాజికవర్గానికి చెందిన వైసీపీ పార్టీ నాయకులు, కార్యకర్తలు శనివారం తెలుగుదేశం పార్టీలో చేరారు. ఎలమర్రు గ్రామ తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో జరిగిన ఈకార్యక్రమంలో పామర్రు నియోజకవర్గ టిడిపి ఇన్చార్జి వర్ల కుమార్ రాజా, పామర్రు నియోజకవర్గ పరిశీలకులు కోటి వీరబాబు, మండల పార్టీ అధ్యక్షుడు చలసాని రమేష్ చౌదరి, కష్ణాజిల్లా ఉపాధ్యక్షులు సూరపనేని సత్యనారాయణ, క్లస్టర్ ఇంచార్జ్ చెరుకూరి విజయకుమార్, చెరుకూరి రమేష్ , సుంకర రమేష్ , గ్రామ పార్టీ అధ్యక్షులు శ్రీనివాసరావు , సీనియర్ టిడిపి నాయకులు పాల్గొన్నారు.

జోసఫ్ తంబి ఉత్సవాలు ప్రారంభం

ప్రజాశక్తి-ఉంగుటూరు : బ్రదర్ జోసఫ్ తంబి ఓ ఆధ్యాత్మిక సంచలనం అని ఆంధ్ర, తెలంగాణ, ఒడిషా ప్రొవిన్షియల్ రెవ, ఫాదర్ ప్రత్తిపాటి మరియదాసు అన్నారు. శనివారం మండలంలోని పెద్దావుటపల్లి బ్రదర్ జోసఫ్ తంబి 79వ వర్ధంతి మహోత్సవాలు ప్రారంభమయ్యాయి. మూడు రోజులపాటు జరిగే ఈ మహోత్సవాలు అంగరంగ వైభవంగా ప్రారంభమ య్యాయి. ఈ సందర్భంగా ఫాదర్ మరియదాసు మాట్లాడుతూ ఎక్కడో పుట్టి, ఎక్కడో పెరిగి చివరకు ఆంధ్రావనిలో అడుగిడిన తంబి పెద్దావుటపల్లి లో నివాసం ఏర్పరుచుకుని తన ఆదర్శ జీవితం ద్వారా ఎంతోమందికి స్ఫూర్తిగా నిలిచారన్నారు. అలాంటి ధన్యజీవి జీవితాన్ని ప్రతిఒక్కరూ ఆదర్శంగా తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో గన్నవరం మండలం కొండపావులూరు విచారణ గాయక బృందం వారు భక్తి గీతాలు ఆలపించారు. ఈ కార్యక్రమంలో కన్యాక స్త్రీలు, విశ్వాసులు, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని పూజలు నిర్వహించారు. పలు రకాల కళారూపాలతో, భక్తి గీతాలు, ప్రవచనాలతో నిర్విరామంగా తిరునాళ్ళు జరుగుతాయని దానికి కావాల్సిన అన్ని రకాల వసతులు ఏర్పాటు చేసినట్టు పుణ్యక్షేత్రం డైరెక్టర్ ఫాదర్ పాలడుగు జోసెఫ్ తెలిపారు.

వెనిగండ్ల ఆధ్వర్యంలో అన్నదానం

ప్రజాశక్తి-గుడివాడ : స్థానిక బంటు మిల్లి రోడ్డులోని స్వామి అయ్యప్ప దేవస్థానంలో గత కొన్ని రోజులుగా టిడిపి నియోజక వర్గ ఇన్చార్జి వెనిగండ్ల రాము నిర్వహిస్తున్న అన్నదానం శనివారం విజయవంతంగా ముగి సింది. శ్రీ స్వామి అయ్యప్ప స్వామి వారి దేవస్థానంలో మండల, మకర జ్యోతి మహోత్సవాలు ఉత్సవాల ముగింపు వేడుకల్లో దేవస్థాన అన్నదాన కమిటీ సభ్యులతో కలిసి గుడివాడ తెలుగుదేశం పార్టీ ఇన్చార్జ్ వెనిగండ్ల రాము పాల్గొని స్వామివారికి ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా దీక్షాదారులకు ముగింపు అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో కమిటీ సభ్యులు కొత్త వీరయ్య, టివి.సుబ్బారావు, కొల్లిపర సాయివెంకటరమణ, యక్కలీ మణిదీప్, కోన శ్రీనివాసరావు, టిడిపి నాయకులు పాల్గొన్నారు.

మూడో రోజుకు ఎండ్ల బండలాగుడు పోటీలు

ప్రజాశక్తి-గుడివాడ : మాజీ మంత్రి, ఎమ్మెల్యే కొడాలి శ్రీవెంకటేశ్వరరావు(నాని), కొడాలి చిన్ని ఆధ్వర్యంలో స్థానిక లింగవరం రోడ్డులోని కె కన్వెన్షన్ ప్రాంగణంలో నిర్వహిస్తున్న ఎన్టీఆర్ టూ వైయస్సార్ జాతీయస్థాయి ఒంగోలు జాతి ఎడ్ల బండలాగుడు ప్రదర్శన మూడవ రోజుకు చేరుకున్నాయి. శనివారం సేద్య విభాగంలో జరుగుతున్న ప్రదర్శనను ఎన్టీఆర్ టూ వైయస్సార్ ట్రస్టు సభ్యులు వల్లురుపల్లి సుధాకర్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ప్రదర్శనలో పాల్గొన్న పశుపోషకులకు సుధాకర్ జ్ఞాపికలు అందజేశారు. ఈ కార్యక్రమంలో సభ్యులు పాలడుగు రాంప్రసాద్, వల్లభనేని బానుప్రకాష్, వైసిపి నాయకులు, పాల్గొన్నారు.

బహుమతులు అందజేస్తున్న దృశ్యం

కోటేశ్వరరావుకు నివాళి

ప్రజాశక్తి-తోట్లవల్లూరు : రిటైర్డ్ ఆర్మీ దేవరపల్లి కోటేశ్వరరావు(84) శుక్రవారం రాత్రి అనారోగ్యంతో మృతిచెందారు. పామర్రు నియోజకవర్గ ఎమ్మెల్యే కైలా అనిల్ కుమార్, పామర్రు నియోజకవర్గం టిడిపి ఇన్చార్జి వర్ల కుమార్ రాజా, జడ్పిటిసి జొన్నల రామ్మోహన్ రెడ్డి,నడకుదురు రాజేంద్ర, దేవరపల్లి చంద్రశేఖర్, దేవరపల్లి నాగరాజు పలు ప్రముఖ రాజకీయ నాయకులు కోటేశ్వరరావుకు నివాళులర్పించి సంతాపం తెలిపారు. కోటేశ్వరరావు కుమారులు దేవరపల్లి ఆనందకుమార్, జేమ్సులను పరామర్శించి సానుభూతి తెలిపారు.

కోటేశ్వరరావు మృతదేహం వద్ద నివాళులర్పిస్తున్న నాయకులు

స్మృతివనం పనులను పరిశీలిస్తున్న కమిషనర్‌స్వప్నిల్ దినకర్ పుండ్కర్

అంబేద్కర్ స్మృతివనంను పరిశీలించిన విఎంసి కమిషనర్

ప్రజాశక్తి - విజయవాడ : ఈనెల 19న ప్రారంభోత్సవానికి సిద్ధంగా ఉన్న డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ స్మృతివనాన్ని శనివారం విజయవాడ నగరపాలక సంస్థ కమిషనర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్ పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ స్వరాజ్య మైదానంలో చేపట్టిన అంబేద్కర్ స్మృతి వనం చరిత్రలో ఓ మైలురాయిగా నిలిచిపోతుందన్నారు. దేశవ్యాప్తంగా పర్యాటకులను ఆకర్షించే విధంగా నిర్మితమైందన్నారు. విజయవాడకు మణిహారం డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ స్మృతి వనమని అన్నారు. రాష్ట్ర సిఎం వైయస్ జగన్మోహన్ రెడ్డి దీనిని ప్రారంభిస్తారని తెలిపారు.

ప్రజలకు ప్రజాప్రతినిధుల సంక్రాంతి శుభాకాంక్షలు



ప్రజాశక్తి-విజయవాడ : ప్రజలకు నగర మేయర్ రాయన భాగ్యలక్ష్మి, విఎంసి కమిషనర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్, సెంట్రల్ ఎంఎల్ఎ మల్లాది విష్ణు, డిప్యూటీ మేయర్లు బెల్లందుర్గ, అవుతు శ్రీశైలజ, ఎపిఐడిసి చైర్‌పర్సన్, కార్పొరేటర్ బండినాగేంద్ర పుణ్యశీల సంక్రాంతి శుభాకాంక్షలు తెలిపారు. శనివారం వారు వేర్వేరు ప్రకటనలు విడుదల చేస్తూ...తెలుగు నాట ఎంతో ప్రాధాన్యతను సంతరించుకున్న భోగి, సంక్రాంతి, కనుమలను అత్యంత ఉత్సాహపూరిత వాతావరణంలో జరుపుకోవాలని ఆకాంక్షించారు. అన్ని వర్గాల ప్రజల అభివృద్ధికి, సమాజ హితానికి ఈ సంక్రాంతి శుభకరం కావాలి, ఇంటింటా కొత్త ఆనందాలను నింపాలని మనసారా కోరుకుంటున్నట్లు పేర్కొన్నారు. రాష్ట్రాన్ని దేశంలో అగ్రపథాన నిలిపేందుకు ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి చేస్తున్న ప్రయత్నాలు దిగ్విజయంగా ముందుకు సాగాలని ఆకాంక్షించారు.

ప్రజలకు కలెక్టర్ డిల్లీరావు సంక్రాంతి శుభాకాంక్షలు

ప్రజాశక్తి-విజయవాడ : భోగి, సంక్రాంతి, కనుమ పండుగల సందర్భంగా కలెక్టర్ ఢిల్లీ రావు శుభాకాంక్షలు తెలిపారు. సంక్రాంతిని జిల్లాలోని ప్రతి వారు ఆనందంగా జరుపుకోవాలని ఆకాంక్షించారు. ప్రతి ప్రాంతం, ప్రతి మారుమూల పల్లె భవిష్యత్తులో మరింత అభివద్ధి సాధించాలని, ఇందుకు ప్రజల సహకారం కూడా ఎంతో అవసరమని అన్నారు. జిల్లా అభివద్ధిలో కీలక పాత్ర పోషిస్తున్న అధికారులు, ఉద్యోగులూ ఉత్సాహంగా పండుగ జరుపుకోవాలని అన్నారు. శనివారం తన స్వగృహంలో కుటుంబ సభ్యులతో కలిసి సంక్రాంతి వేడుకలు జరుపుకున్నారు.

కుటుంబ సభ్యులతో సంక్రాంతి పండుగను జరుపుకుంటున్న కలెక్టర్ ఎస్.డిల్లీరావు

ఆక్రమణలోని దేవాదాయ భూమి స్వాధీనం

ప్రజాశక్తి - విజయవాడ రూరల్ : ఆక్రమణకు గురైన విజయవాడ రూరల్ మండలం నున్నలోని శ్రీరామలింగేశ్వర స్వామి వార్ల దేవస్థానానికి చెందిన భూమిని ఎండోమెంట్ శాఖ అధికారులు శనివారం రక్షించారు. విషయం తెలుసుకున్న ఆలయ ఇఒ ఎన్.అరుణ ఆ స్థలం ఆక్రమణకు గురికాకుండా అడ్డుకున్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఆర్ఎస్.నెం.643లోని వ్యవసాయ భూమిలో కొంత భాగాన్ని ఓ రియల్ ఎస్టేట్ వ్యాపారి ఆక్రమించుకున్నారన్నారు. రియల్ ఎస్టేట్ వెంచర్‌లోకి ప్రవేశించేందుకు ఆ భూమిలో రోడ్డును ఏర్పాటు చేసుకున్నారని, దీంతో నున్న రూరల్ పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశామని తెలిపారు. అనంతరం శనివారం అర్చకులు, ఇతర వ్యక్తుల సమక్షంలో ఆ శాఖ అధికారులు జేసీబీతో ఆక్రమణకు గురైన భూమిలో ఏర్పాటు చేసిన రోడ్డును తొలగించారు. ఈ కార్యక్రమంలో వంశపారంపర్య అర్చకుడు కనగాల రామకష్ణారావు, అర్చకులు మామిళ్లపల్లి ఫణికుమార్, దత్తు, రాము, దేవదాయుశాఖ గుమస్తా సుబ్బా రావు పాల్గొన్నారు

బస్టాండ్ కిటకిట

ప్రజాశక్తి - విజయవాడ : సంక్రాంతికి ప్రయాణికులతో పిఎన్ బస్‌స్టేషన్ కిటకిటలాడుతోంది. బస్టాండ్‌లో రద్దీ పెరిగింది. సాధారణ చార్జీలతోనే ప్రయాణాలకు అవకాశం కల్పించడంతో ఎపిఎస్‌ఆర్‌టిసికి గిరాకీ పెరిగింది. గత నాలుగు రోజుల నుంచి ప్రయాణీకుల రద్దీగా పెరుగుతూ వస్తోంది. శనివారం పిఎన్ బస్‌స్టేషన్ నుంచి రాష్ట్ర నలుమూలలకు, హైదరాబాద్, చెన్నై, తదితర సుదూరు ప్రాంతాలకు సైతం 172 సర్వీసులను ఆర్‌టిసి వారు నడిపారు. సుమారు 12 వేల మంది ప్రయాణీకులను వారి వారి గమ్యస్థానాలకు చేరవేసినట్లు ఆర్టీసి ఉన్నతాధికారులు వివరించారు. శుక్రవారం 152 సర్వీసులు, గురువారం 130 సర్వీసులను నడిపారు. అలాగే కనుమ పండుగ రోజు తిరుగు ప్రయాణీకుల కోసం 66 సర్వీసులను అందుబాటులో ఉంచుతున్నారు. హైదరాబాద్‌కు ఎపికి చెందిన 60 సర్వీసులను, 10 తెలంగాణ సర్వీసులను నడపుతున్నారు. రాష్ట్రంలోని భీమవరం, రావులపాలెం, కాకినాడ, రాజమండ్రి, విశాఖ, కర్నూల్, అమలాపురం తదితర సుదూరు ప్రాంతాలకు 80 సర్వీసుల వరకు ఆర్టీసీ నడుపుతోంది. అయితే రద్దీకి అనుగుణంగా సర్వీసులు అందుబాటులో లేకపోవడం తో ప్రయాణీకులు అదనపు ఛార్జీలతో ప్రయివేటు ట్రావెల్స్, కార్లు, టాక్సీలు, ఇతర వాహనాలను ఆశ్రయిస్తున్నారు. వారు రెట్టింపు ఛార్జీలు వసూలు చేస్తున్నారు.

ప్రకటన

ఇందుమూలముగా నా క్లయింట్ అయిన శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్, **కల్లూరు బ్రాంచి** వారు ఇచ్చిన బోగట్టా ప్రకారం యావన్మందికి తెలుపునది. ఈ క్రింది షెడ్యూలు చూపిన స్థిరాస్తిని రిజిస్టర్ తనఖా చేయించుకొని **కుక్కల భవాని,** భర్త : కుక్కల కోటేశ్వరరావు, వయస్సు : 36 సం॥, నివాసం : ఇ.నెం. 21-14 రు, శాంతినగర్, తిరువూరు గ్రామం మరియు మండలం, యన్.టి.ఆర్ జిల్లా, ఆంధ్రప్రదేశ్ వారికి ఋణం ఇచ్చుటకు నిర్ణయించుకున్నారు. కావున సదరు వ్యవహారమునకు సంబంధించి సదరు షెడ్యూల్ స్థిరాస్థిపై ఎవరికైననూ ఎటువంటి జప్తులు చార్జీలు, క్లయిములు, తనఖాలు, అగ్రిమెంట్‌లు, కోర్టు వివాదములు తదితర అభ్యంతరములు ఉన్న యెడల నేటి నుండి 3 రోజులలో ఈ క్రింద చూపిన చిరునామాకు వ్రాతపూర్వకముగా తెలియజేయగలరు. తదుపరి వచ్చు అభ్యంతరములకు నా క్లయింట్ బాధ్యులు కారు.

షెడ్యూలు ఆస్థి

పూర్వము కృష్ణా జిల్లా, ప్రస్తుతము యన్‌టీఆర్ జిల్లా, తిరువూరు సబ్ డి., తిరువూరు మండలం, తిరువూరు నగర పంచాయితీ ఏరియాలో చేరిన నడిం తిరువూరు రెవిన్యూ గ్రామంలోని ఆర్.యస్.నెం. 192/5ఎల్, రు దాఖలా నాకు హక్కు కలిగినటువంటి 126.6 చ॥గ॥ **డాక్యుమెంట్ నెం. 2401/2023** ల స్థలములో యితరులకు విక్రయించగా పోగా నా యాజమాన్యపు స్వాధీన హక్కుభుక్తములు కలిగియుండి మీకు విక్రయించినటువంటి 111.66 చ॥గ॥ సరియైన 93.347 చ॥మీ॥ ఖాళీ నివేశన స్థలమునకు హద్దులు :**తూర్పు** : సీతారెడ్డి గారి ప్రహరీ గోడ (31అడుగులు), **దక్షిణము** : అనుమోలు పుష్పకుమారి గారి ప్రహరీ గోడ (32అడుగులు), **పడమర** : కుక్కల జయమ్మ, భర్త : (లేటు) నాగేశ్వరరావు గారి స్థలము (29అడుగులు), , **ఉత్తరం** : 6 అడుగుల వెడల్పు గల జాయింట్ దారి (35అడుగులు).

పలివెల గణేష్‌బాబు
అడ్వకేట్, కొత్తగూడెం, **9849246278**

IN THE COURT OF THE VII ADDL. DISTRICT JUDGE AT VIJAYAWADA.
A.S.NO. 89/2022

Between
Kammela Chitti Kumari - Appellant
AND
K. Venkata Subba Reddy & Others - Respondents

To
Kammela Ananth Kumar
S/o. Late Subba Rao, D.No. 76-8/1-33/1,
Davulurivari Street, Lalitha Nagar,
Bhavanipuram, Vijayawada-12. - R_2

ఇందలి పైన తెలిపిన కేసులో 2వ రెస్పాడెంట్ / ప్రతివాది హాజరు నిమిత్తం. ది. 06-02-2024వ తేదీన పైన తెలిపిన కోర్టు నందు, వాయిదా వేసి ఉన్నారు. కావున ఇందులోని 2వ రెస్పాడెంట్ / ప్రతివాది సదరు వాయిదా నాడు ఉదయం 10.30 గం॥లకు స్వయంగా గానీ, న్యాయవాది గారి ద్వారా గానీ హాజరై పైన తెలిపిన కేసులో మీ వాదన కొసాగించగలరు. అట్లు గానీ పక్షంలో పై కేసు మీ పరోక్షము నందు విచారించి తీర్మానింపబడును.

(Buy Court Order)

వాయిదా తేది: 06-02-2024

కమ్మిలి వేణుగోపాల స్మామి, మురాలగిరి
అప్పిలెంట్ వారి తరుపు న్యాయవాదులు
విజయవాడ. 9848138389

పాస్‌పోర్ట్ పోయినది

ఎన్టీఆర్ జిల్లా, నందిగామ మండలం, ఐతవరం గ్రామ కాపురస్థులు కందుల మహేష్ కు చెందిన పాస్ పోర్ట్ పోయినది. పాస్ పోర్ట్ నెం. **RO734876.** ఐతవరం గ్రామం నుండి నందిగామ గాంధీ సెంటర్ కు జిరాక్స్ నిమిత్తం బైక్ పై వెళ్లుచుండగా మార్గ మధ్య లో పాస్ పోర్ట్ జారి పోయినది. సదరు పాస్ పోర్ట్ దొరికిన వారు 99489 30132 సెల్ నెంబర్‌కు ఫోన్ చేసి అందజేయగలరు. తగిన పారితోషికం ఇవ్వబడును

ఒరిజినల్ పాస్ పోర్ట్ పోయినది

ఎన్టీఆర్ జిల్లా, విజయవాడ, భారతీ నగర్, డోర్ నెంబర్. 54-20/11-5A, నేతాజీ నిలయం గౌరంగ బాబు వీధి వాస్తవ్యులు నోహిత్ బోరుసు తండ్రి సంతోష్ బోరుసు కరెన్సీనగర్ నుండి భారతినగర్‌కు ఇల్లు మారే క్రమంలో
1) G1396278 2) K2362414 3) P7325275
అను నంబర్లు గల నా ఒరిజినల్ పాస్ పోర్టు పోయినది. సదరు పాస్ పోర్ట్ కోసం ఎంత విచారించినను దొరకలేదు. కావున పై నంబర్లు గల నా ఒరిజినల్ పాస్ పోర్ట్ ఎవరికైనా దొరికిన యెడల ఈ క్రింది అడ్రస్సును సంప్రదించగలరు.

నోహిత్ బోరుసు తండ్రి సంతోష్ బోరుసు,
డోర్ నెంబర్ : 54-20/11-5ఎ, నేతాజీ నిలయం,
గౌరంగబాబు వీధి, భారతినగర్, విజయవాడ,
ఎన్టీఆర్ జిల్లా-520008. సెల్ : 9740344663

CHANGE OF NAME

I, IBRAHIM KHAN (Old Name), Resident of D.No.16-16, Moula Nagar, Gollapudi, Vijayawada Rural, NTR District, AP-521225. My Name has been changed to **PATHAN IBRAHIM KHAN (New Name),** Here after my name is known as **PATHAN IBRAHIM KHAN.**

In the Court of the I Addl. Senior Civil Judge, Vijayawada
E.P. No. 38/2016 in **O.S. No. 25/2014**

Between:
Gutta Gayatri Devi ...D.Hr
AND
Kancharla Venkata Murali Krishna ...J.Dr

The below schedule mentioned property belongs to J.Dr. will be conducted an Open Public Acution **on 23-01-2024 in between 10.30 AM to 5.00 PM** before the Hon□ble Court for recovery of E.P. Amount. Interested Perons may be participated in the open public auction.

SCHEDULE

Krishna District, Vijayawada East District Registrar, Vijayawada Municipal Corporation area, Vijayawada, Governorpet, Durgaiah Street, Municipal Ward No.23, Revenue Ward No.9, Block No.10, S.T.S. No. 398, Old Assesment No. 20408, New Assesment No. 181371 with Door No. 27-19-8.

1st Item : Site particulars:
EAST: Property of Surapaneni Chandramouli - 79.3 ft., **SOUTH:** Property of Telaprolu Rupesh Gupta - 72.3 ft. **WEST:** Municipal road named with Durgaiah veedhi - 79.3 ft. **NORTH:** Property of Chidella Geetha Ratnam - 72.3 ft.

Within these boundaries, 1/5th undivided share i.e. an extent of 127.2.0 Sq.yards out of 636.0.0 sq.yards of joint site.

2nd Item : 4th Floor of the Complex particulars:
EAST: Open to sky. **SOUTH:** Some part of staircase and some part of open sky. **WEST:** Some part of lift and some part of open to sky. **NORTH:** Open to sky.

Within these boundaries 4,250 Sq.ft. of incompleted construction of total 4th floor, 250 Sq.ft. of common area, 720 Sq.ft of parking area, etc. The entire first item consisting cellor, ground, first, second, third and fourth floors.

D.Hr□s Value is Rs. 15,00,000/-
Amin□s Value is Rs. 1,00,00,000/-

G.GAYATRI DEVI
Eluru Advocate, Eluru
Date: 12-01-2024 Cell: 9440502358

మొదటిపేజీ తరువాయి

వైసిపి, టిడిపిల్లో అసంతృప్తి సెగలు

బోడే టిడిపి అధిష్టానానికి తేల్చి చెప్పినట్లు తెలిసింది. టిడిపిపైన, నేతలపై దూషణలకు దిగిన సారథికి ఎలా సీటు ఇస్తారని ప్రశ్నించినట్లు తెలిసింది. శుక్రవారం కూడా బోడే తన అనుచరులతో భేటీ అయ్యి సుదీర్ఘంగా చర్చించారు. దీంతో పెనమలూరు సీటు విషయంలో టిడిపి అధిష్టానం పునరాలోచనలో పడిందనే వార్తలు వస్తున్నాయి. ఈ క్రమంలో వైసిపి నుండి బయటకు వస్తున్న సిట్టింగ్ ఎంఎల్ఎ కొలుసు పార్థసారథి పరిస్థితి ఏమిటో చూడాలి. ఆయన ఇటీవల వైసిపి చేపట్టిన సామాజిక సాధికార బస్సు యాత్రలోనే తన అసమ్మతిని వ్యక్తం చేశారు. నియోజకవర్గ ప్రజలు తనను గుండెల్లో పెట్టుకున్నా ముఖ్యమంత్రి జగన్ మాత్రం తనను గుర్తింలేదని వ్యాఖ్యానించారు. ఇటువంటి పరిణామాల నేపథ్యంలో వైసిపి మూడో జాబితాలో పెనమలూరు అసెంబ్లీ నియోజకవర్గ ఇన్చార్జిగా పెడన సిట్టింగ్ ఎంఎల్ఎ, మంత్రి జోగి రమేష్‌ను నియమించింది. ఇక వైసిపిలోనూ రాజీనామాల పర్వం సాగుతోంది. తాజాగా మచిలీపట్నం ఎంపి వి.బాలశౌరి వైసిపికి రాజీనామా చేశారు. ఆయన మళ్లీ మచిలీపట్నం నుండే ఎంపిగా పోటీ చేసేందుకు జనసేన, టిడిపి నేతలను సంప్రదిస్తున్నారని తెలిసింది. ఎంఎల్ఎ మల్లాది విష్ణును విజయవాడ సెంట్రల్ బాధ్యతల నుండి తప్పించడంతో ఆయన తీవ్ర అసంతృప్తిలో ఉన్నారు. ఎదో ఒక పార్టీలో చేరే అవకాశం ఉన్నట్లు ప్రచారం జరుగుతోంది. తిరువూరు సిట్టింగ్ ఎంఎల్ఎ రక్షణ నిధికి కూడా ఇన్చార్జి బాధ్యతలు అప్పగించే పరిస్థితి లేకపోవడంతో ఆయన టిడిపి నేతలతో టచ్‌లోకి వెళ్లినట్లు తెలిసింది. అలాగే వైసిపి విజయవాడ నగర అధ్యక్షుడు బొప్పన భవకుమార్ కూడా ఆ పార్టీని వీడతారనే ప్రచారం జరుగుతోంది. ఇక ఎంఎల్ఎలు వెలంపల్లి శ్రీనివాసరావు, జోగి రమేష్‌లు కూడా కూడా అయిష్టంగానే నియోజకవర్గాలకు మారుతున్నట్లు ప్రచారం జరుగుతోంది. జోగి రమేష్ ఇటు తాను కోరుకున్న నియోజకవర్గమూ రాక, అటు ఉన్న నియోజకవర్గమూ లేక అసంతృత్తితోనే ఉన్నట్లు తెలిసింది. పెడనకు మంత్రి జోగి స్థానంలో ఉమ్మడి కృష్ణాజిల్లా పరిషత్ చైర్‌పర్సన్ ఉప్పాల హారిక భర్త ఉప్పాల రాముపై కూడా జోగి అనుచరులు గుర్రుగా ఉన్నట్లు తెలిసింది. పెడనలో జోగి, రాము ఉప్పు నిప్పుగా ఉన్న విషయం తెలిసిందే.

ధాన్యానికి దక్కని మద్దతు ధర

తుపాను కారణంగా దెబ్బతిన్న ధాన్యాన్ని విక్రయించేందుకు ఆర్‌బికెకు వెళ్లారు. ఆఫ్‌లైన్‌లో రైస్ మిల్లరుకు విక్రయించుకోవాలని సూచించారు. మిల్లరుతో ధర మాట్లాడుకుని నేరుగా 145 సారలు (40 కిలోలు బస్తా) ధాన్యం సంబంధిత మిల్లుకు తోలారు. అయితే ఆ తర్వాత రాత్రికి రాత్రి ప్రభుత్వం నిబంధనలు మారాయని ఆర్‌బికె సిబ్బంది చెప్పారు. విక్రయించిన ధాన్యానికి రశీదులకోసం ఆర్‌బికెకు వెళ్లిన రైతుకు తిరిగి ఆ ధాన్యం ఆన్‌లైన్‌లోనే నమోదు చేసుకోవాలని, ఏ మిల్లుకు అవకాశం వస్తే ఆ మిల్లుకు ధాన్యం తోలాలని సూచించడంతో ఖంగుతిన్నారు. దీంతో తమకు రవాణా వ్యయం, ముఠా కూలి రెట్టింపు అవుతుందని ఆ రైతు వాపోతున్నాడు. తడిసి రంగు మారిన ధాన్యానికి ఆర్‌బికెల్లో ధర నిర్ణయించకపోవడంతో యార్లగడ్డకు చెందిన ఓ రైతు బస్తా రూ.850కు అమ్ముకోవాల్సి వచ్చింది. 75 కిలోల బస్తాకు కనీస మద్దతు ధర రూ.1630 ఉండగా, నాణ్యత లేదనే సాకుతో బస్తాకు రూ.820 వరకు మిల్లరు కోత పెట్టారు. ధాన్యం విక్రయించుకోవడానికి ఆర్‌బికెలకు వెళ్లిన రైతులు ఒక్కొక్కరు ఒక్కో సమస్యను ఎదుర్కొంటున్నారు. మిల్లర్లు అడిగినంతకు తాము అమ్ముకోవాల్సి వస్తోందని రైతులు వాపోతున్నారు. రంగుమారిన, మొలకలొచ్చిన ధాన్యాన్ని పరిగణలోకి తీసుకుని ఆర్‌బికెల్లో రైతులు నష్టపోకుండా ధాన్యం ధర నిర్ణయించాల్సి ఉండగా, ఎక్కడా ఈ ప్రక్రియ జరగడం లేదు. మిల్లర్లు మాత్రమే ధర నిర్ణయిస్తున్నారు. 75 కిలోల బస్తాకు కనీస మద్దతు ధర రూ.1630 చెల్లించాల్సి ఉండగా, పామర్రు, మొవ్వ, ఘంటసాల, చల్లపల్లి తదితర మండలాల్లో రూ.800 నుంచి రూ.900కు మాత్రమే కొనుగోలు చేస్తున్నారు. ఈనేపథ్యంలో రంగుమారిన ధాన్యం సేకరణలోనూ రైతులు నష్టపోకుండా ఆర్‌బికెల్లో ధర నిర్ణయించి మిల్లర్ల ద్వారా కొనుగోలు చేయించాల్సి ఉంది.

IN THE COURT OF THE III ADDL. JUNIOR CIVIL JUDGE AT VIJAYAWADA
O.S.No. 762/2020

Between :
Bommareddy Rajasekhar Reddy ....Plaintiff
AND
M/s Sri Vijetha Constructions (Regd. Firm) Guntur Rep. by its Mg. Partner, Balabadrapatruni Varun Vamsi and 11 others .... Defendants

DEFENDANTS No.3 & 11
D3 :Ravi Vyshnavi, D/o Lakshmi Prasad, Hindu, aged about 30 years, Business, R/o D.No.32-38-16, Machavaram, Vijayawada-4.
D11 : Manepalli Pushpalatha, W/o Ranadheer, Hindu, aged about 43 years, Properties, R/o Door No. 42-4-63, Near Reliance Towers, V.U. Ramaraju Street, 2nd Lane, Ramakrishna Puram, Satyanarayana puram, Vijayawada-11.

The above said suit stands posted to appearance of the defendants 3 & 11 on 06-02-2024 to answer the claim of the plaintiff either in person or through their Advocate at 10-30 A.M. onwards.
Vijayawada
Dt : 12-01-2024

B.Koti Reddy, B.Sc., B.L.,
B.S. Ratnakar Reddy, B.com., B.L.
Advocates
Ammana Estates, Governorpet,
Vijayawada - 520002.
Ph : 9490148500

చైల్డ్ హుడ్ సేవా సంస్థ నూతన కమిటీ ఎన్నిక

ప్రమాణ స్వీకారం చేసి ప్రతిజ్ఞ చేస్తున్న నూతన కమిటీ సభ్యులు

ప్రజాశక్తి-అవనిగడ్డ : అవనిగడ్డ ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో 1981-84 విద్యా సంవత్సరంలో విద్యనభ్యసించిన వారంతా కలిసి ఏర్పాటుచేసిన చైల్డ్ హుడ్ స్వచ్ఛంద సేవా సంస్థ దివిసీమలో నిర్వహిస్తున్న సేవా కార్యక్రమాలు భవిష్యత్తులో నిర్వహించేందుకు సంకల్పించినట్లు ఆ సంస్థ అధ్యక్షులు మత్తి శ్రీనివాసరావు స్పష్టం చేశారు. శనివారం అవనిగడ్డ ఎంజి హోమ్ లో ఆ సమస్త సర్వసభ్య సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా నూతన కమిటీ ఎన్నిక కూడా నిర్వహించి అనంతరం అధ్యక్షుడిగా ఏకగ్రీవంగా ఎన్నికైన శ్రీనివాసరావు మాట్లాడారు. దివిసీమలో తమ సంస్థ ఏర్పాటు చేసిన నాటి నుండి రూ 12 లక్షల వ్యయంతో అనేక సేవా కార్యక్రమాలు నిర్వహించినట్లు చెప్పారు. ఇందులో ప్రధానంగా కరోనా సందర్భంలో మెడికల్ కిట్లు అందజేయడంతో పాటు అగ్ని ప్రమాదాలు సంభవించినప్పుడు బాధితులకు సహాయం అందజేయడం, చదువుకునే విద్యార్థులకు ఆర్థిక స్తోమత లేని వారికి ఆర్థిక సహాయం అందజేయడం, వీటితో పాటు పరిశుభ్రం హెల్త్ ఎడ్యుకేషన్ పై అవగాహన కార్యక్రమాలు కూడా నిర్వహించాలని నిర్ణయించామన్నారు. ఈ సందర్భంగా నూతన కమిటీని ఎన్నుకున్నారు. కమిటీ అధ్యక్షులుగా మత్తి శ్రీనివాసరావు, ప్రధాన కార్యదర్శిగా దివి లీల కృష్ణ, ట్రెజరర్ గా కుందేటి రత్నాకర్, ఉపాధ్యక్షులుగా కొండవీటి తులసిరావు, అలపర్తి గోపాలకృష్ణ సహాయ కార్యదర్శిగా యా సం శోభన్ బాబు లను ఎన్నుకొనగా వారి చేత ప్రమాణ స్వీకారం చేయించారు. ఈ సందర్భంగా బీటెక్ ఫైనల్ ఇయర్ చదువుతున్న గంట తనుజాకు చైల్డ్హుడ్ సంస్థ ద్వారా 12 వేల రూపాయల ఆర్థిక సహాయం అందజేశారు.

కళాకారులకు దుస్తులు పంపిణీ

ప్రజాశక్తి-గుడివాడ : కళలు అంతరించికుపోయి ఎంతో మంది కళాకారులు నేడు ఆర్థికంగా చితికిపోయారని వారికి ప్రతి ఒక్కరు తమ వంతు సహాయం అందించాలని నేషనల్ హైవే ఆఫ్ అథారిటీ ప్రాజెక్ట్ డైరెక్టర్ గూడపాటి భానుప్రసాద్ అన్నారు. శనివారం స్థానిక కన్యకా పరమేశ్వరి దేవస్థానం ప్రాంగణంలో కళాకారుల సమైక్య అధ్వర్యంలో పేద కళాకారులకు దుస్తులు, పిండి, వంటలు సంక్రాంతి కానుకగా భానుప్రసాద్ అందజేశారు. ఈ కార్యక్రమంలో సమైక్య గౌరవాధ్యక్షులు బి.రామ్మోహ న్రెడ్డి, అధ్యక్షులు విన్నకోట సత్యనారాయణ, దేవస్థానం చైర్మన్ జవ్వాజి గంగరాజు, వసుద బసవేశ్వరరావు. సుఖమంచి మల్లిక్, ఆత్మకూరు సాంబశివరావు ,అమ్ముల సువర్ణ, నల్లారి శ్రీనివాసరావు, బాబు పాల్గొన్నారు.

'రా.. కదలిరా'ను విజయవంతం చేయాలి : కొనకళ్ల

ప్రజాశక్తి-అవనిగడ్డ : ఈనెల 18వ తేదీన టిడిపి ఆధ్వర్యంలో గుడివాడలో జరగనున్న రా కదలిరా కార్యక్రమానికి అవనిగడ్డ నియోజకవర్గం నుండి జిల్లా నలుమూలల నుండి లక్షలాదిగా తరలిరావాలని టిడిపి జిల్లా అధ్యక్షులు కొనకళ్ళ నారాయణరావు పిలుపునిచ్చారు. శనివారం అవనిగడ్డ పార్టీ కార్యాలయం వద్ద విలేకరుల సమావేశంలో నారాయణరావు మాట్లాడారు. టిడిపి వ్యవస్థాపక అధ్యక్షులు కీర్తిశేషులు నందమూరి తారక రామారావు పోటీ చేసి విజయం సాధించిన గుడివాడ నియోజకవర్గం ఈనెల 18న ఆయన వర్ధంతి కూడా కావడంతో రా కదలిరా కార్యక్రమాన్ని గుడివాడలో ఏర్పాటు చేసినట్లు చెప్పారు.కార్యక్రమంలో పాల్గొన్న రాష్ట్ర పరిశీలకులు నాగుల్ మీరా మాట్లాడుతూ రాష్ట్రంలో గాడి తప్పిన ప్రజాస్వామ్యాన్ని కాపాడుకునేందుకు కార్యకర్తలు సిద్ధం కావాలని కోరారు. నియోజకవర్గ నలుమూలల నుండి కార్యకర్తలు పార్టీ అభిమానులు ప్రజాస్వామ్య వాదులు వేలాదిగా తరలివచ్చి రా కదలిరా కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో మాజీ ఉపసభాపతి మండలి బుద్ద ప్రసాద్, పార్టీ నాయకులు బాలాజీ తదితరులు పాల్గొన్నారు.

ఆటల పోటీలు ప్రారంభం

ప్రజాశక్తి-అవనిగడ్డ : సంక్రాంతి పర్వదినాన్ని పురస్కరించుకొని అవనిగడ్డ పోలీస్ స్టేషన్ పక్కన నిర్వహించిన పోలీసు జర్నలిస్టులకు ఫ్రెండ్లీ షటిల్, బ్యాడింటన్ పోటీలను డిఎస్పి పి మురళీధర్ శనివారం ప్రారంభించారు. ఈ సందర్భంగా డిఎస్పి మాట్లాడుతూ సంక్రాంతి సందర్భంగా సంప్రదాయ క్రీడలను ప్రోత్సహించాలని సంకల్పంతో ఈ పోటీలు నిర్వహిస్తున్నట్లు చెప్పారు. క్రీడల్లో గెలుపు ఓటములను స్పోర్టివ్ గా తీసుకోవాలన్నారు. ఈ సందర్భంగా డిఎస్పి సీఐ ఎల్ రమేష్ ఎస్సై లు కొద్దిసేపు షటిల్ బ్యాడ్మింటన్ ఆడి పోలీసులను జర్నలిస్టులను ప్రోత్సహించారు. ఈ కార్యక్రమంలో పలువురు జర్నలిస్టులు పోలీసులు పాల్గొన్నారు

సిమెంట్ బల్లలు ఏర్పాటు

ప్రజాశక్తి-అవనిగడ్డ : మండల పరిధిలోని మోదుమూడి రామకోటిపురం గ్రామాల ప్రధాన కోడళ్లలో శ్రీరామ వెల్ఫేర్ సొసైటీ నిర్వాహకులు తోట శ్యామ్ కిషోర్ నాయుడు తన తండ్రి తోట చక్రపాణి జ్ఞాపకార్థం 20వేల విలువ గల ఐదు సిమెంట్ బల్లలను ఏర్పాటు చేశారు. గ్రామస్తులు సేద తీరేందుకు ఇవి ఎంతగానో తోడ్పడతాయని శ్యామ్ కిషోర్ నాయుడు తెలిపారు. ఈ కార్యక్రమంలో తోట శ్యామ్‌కృష్ణ, సాయి ధీరజ్ ,నరసింహ నాయుడు, బచ్చు ఆదినారాయణ, బర్మా బుజ్జి ,పులిగడ్డ చంద్రం పాల్గొన్నారు

నవోదయ ప్రవేశ పరీక్షకు హాల్‌టిక్కెట్లు సిద్ధం

ప్రజాశక్తి-హనుమాన్‌జంక్షన్: జవహర్ నవోదయ విద్యాలయంలో జనవరి 20వ తేదీన జరిగే ప్రవేశపరీక్షకు హాల్టికెట్లు ఆన్లైన్లో అందుబాటులో ఉన్నాయని డౌన్లోడ్ చేసుకోవాలని ప్రిన్సిపాల్ శ్రీనివాసరావు శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. హాల్టికెట్లు డౌన్లోడ్ చేసుకునేం దుకు అభ్యర్థి రిజిస్ట్రేషన్ నెంబరుతో గానీ, ఆధార్నెంబరుతో గానీ జెఎన్వీఎస్టీ24 వెబ్ సైట్లో లాగిన్ అయి హాల్టికెట్లు పొందవచ్చని తెలిపారు. హాల్టికెట్ డౌన్లోడ్ విషయంలో ఏవిధమైన సాంకేతిక ఇబ్బందులెదురైనా పనివేళల్లో విద్యాలయ హెల్ప్ లైన్ 9160758848కు కాల్ చేయాలని సూచించారు. లేదా 20వ తేదీ ఉదయం 9గంటలలోపు తత్సంబంధిత పరీక్షాకేంద్ర సూపరిండెం ట్లు అభ్యర్థి ఫోటో, ఆధార్కార్డుజిరాక్స్ కలిసి అర్హులైన వారు హాల్టికెట్ పొందవచ్చని సూచిం చారు. అభ్యర్థులు తగు జాగ్రత్తలతో పరీక్షాకేంద్రాలకు ముందుగా చేరుకోవాలని ప్రిన్సిపాల్ శ్రీనివాసరావు సూచించారు.

ఉత్సాహంగా సంక్రాంతి సంబరాలు

ప్రజాశక్తి-చల్లపల్లి : స్థానిక క్రాంతి జూనియర్ కళాశాలలో సంక్రాంతి సంబరాలను ఎంతో ఘనంగా శుక్రవారం నిర్వహించారు. ఈసందర్భంగా కళాశాల కరస్పాండెంట్ దుట్టా శివరామ ప్రసాద్ మాట్లాడుతూ తెలుగువారి అతిపెద్ద పండుగ సంక్రాంతి అని మన తెలుగు సాంప్రదాయం మొత్తం సంక్రాంతి పండుగ లో ప్రతిబింబిస్తుందని తెలియజేశారు. సంక్రాంతి సంబరాల్లో భాగంగా కళాశాలలో ముగ్గుల పోటీలను, గంగిరెద్దుల విన్యాసాలను, పొట్టేళ్ల పోటీలు, కోడిపుంజుల పోటీలు, ఆటల పోటీలను, సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. హరిదాసుని వేషధారణ ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. ఈ పోటీల్లో విద్యార్థిని విద్యార్థులు ఎంతో ఉత్సాహంగా పాల్గొన్నారు. ఈ పోటీల్లో విజేతలకు బహుమతులను అందజేశారు. ఈ కార్యక్రమంలో కళాశాల అధ్యాపకులు, విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు. **ప్రజాశక్తి-మచిలీపట్నంరూరల్** : మచిలీపట్నం జనసేన పార్టీ ఆధ్వర్యంలో శనివారం మన ఊరు మన ఆట కార్యక్రమంలో భాగంగా ముగ్గుల పోటీ నిర్వహించారు. మొదటి విజేత నిలిచిన పాలూరి హాసిని కి 5000 రూపాయలు నగదును బండి రామకృష్ణకొల్లు నిలిమ అందజేశారు. హాసిని తల్లిదండ్రులు యుగ సంధ్య దంపతులు తిరిగి 5000 వేల రూపాయలను విజేత అయిన హాసిని చేతుల మీదగా బండి రామకృష్ణకు సేవా కార్యక్రమాలకు వినియోగించాలని తిరిగి అందజేశారు. తెలుగుదేశం జనసేన మహిళలు రావి సౌజన్య పినిశెట్టి నాగచాయాదేవి, సమతకీర్తి, సుశీల,గంపల భవాని శేషు కుమారి సుభాషిని షాహినా , తెలుగుదేశంపార్టీ జనసేన నాయకులు గడ్డం రాజు, చౌదరి, మహమ్మద్ సమీర్, కర్రి మహేష్ పాల్గొన్నారు. **ప్రజాశక్తి-గుడ్లవల్లేరు** : వెనిగండ్ల ఫౌండేషన్ తెలుగుదేశం పార్టీ గుడివాడ నియోజకవర్గ పార్టీ ఇంచార్జ్ వెనిగండ్ల రాము ఆధ్వర్యంలో సంక్రాంతి సంబరాల్లో భాగంగా గుడ్లవల్లేరు లో ఆటల పోటీలు ఉత్సాహంగా ఉల్లాసంగా నిర్వహించారు. ఈ ఆటల పోటీలో మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. గెలుపొందిన, పాల్గొన్న ప్రతి ఒక్కరికి నిత్యవసర సరుకులు బహుమతులుగా అందజేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ మాజీ సర్పంచ్ పళ్లం నరసింహారావు, డి వినయ్, గొర్రి ముచ్చు వెంకట నరసింహారావు, రంగబాబు ఆర్గనైజర్స్ , మహిళలు, చిన్నారులు పాల్గొన్నారు. పోటీలలో పాల్గొన్న ప్రతి ఒక్కరు ఆనందాన్ని వ్యక్తం చేశారు.

కో'ఢీ' బరులు సిద్ధం

బాపులపాడు మండలం
ఏ సీతారాంపురంలో సిద్ధమైన పందెం బరి

ఉయ్యూరు మండలం పెదఓగిరాలలో సిద్ధమైన బరి

ప్రజాశక్తి-గన్నవరం : సంక్రాంతి పండుగ సందర్భంగా గన్నవరం నియోజకవర్గంలో పెద్ద ఎత్తున కోడి పందేలకు రంగం సిద్ధమవుతోంది. ఇప్పటికే నిర్వాహకులు బరులు సిద్ధం చేస్తున్నారు. భారీ ఎత్తున పుంజుల కొనుగోళ్లు జరుగుతున్నాయి. ఒక్కో పుంజు ధర రూ.30వేల నుంచి లక్షల్లోకి వెళుతోంది. ఇక అనేక రకాల నాటు కోడిపుంజులతో పందెం రాయుళ్లు సిద్ధమవుతున్నారు. గత ఐదు సంవత్సరాలుగా అంపాపురం, నున్న, కోడిపందేలకు పెట్టింది పేరు. ఇక్కడ జరిగే పందేలను వీక్షించడానికి తెలుగు రాష్ట్రాలలోని రాజకీయ, సినీ, వ్యాపార ప్రముఖులు తరలివస్తారు. పెద్ద ఎత్తున కోడి పందేల నిర్వహణకు ఏర్పాట్లు చేస్తున్నారు. ఇప్పటికే కోడి పందేలకు పుంజులను సిద్ధం చేశారు. కాగా పోలీసు శాఖ పందేల నిర్వహణపై ససేమిరా పందెం కోళ్లు సిద్ధం అంటోంది. కానీ పందేలపై నిషేధం విధించడం సబబు కాదని ప్రజా ప్రతినిధుల భావనగా ఉంది. ఇప్పటికే గ్రామీణ ప్రాంతాలలో రహస్యంగా కోడిపందేలు జరుగుతున్నాయి. సాంప్రదాయానికి అడ్డం పట్టే కోడి పందేలు నిర్వహించేందుకు అనుమతి ఇప్పాలంటూ స్థానిక నాయకులు ప్రజా ప్రతినిధుల దక్షిక తీసుకొస్తున్నారు. బరులకు అనుమతుల కోసం గ్రామ, మండల స్థాయి అధికార పార్టీ నాయకులు... తమ ప్రజా ప్రతినిధులపై తీవ్ర స్థాయిలో ఒత్తిడి చేస్తున్నారు. పందెం రాయుళ్ళ పుంజుల పౌష్టికాహారానికి భారీగా ఖర్చు చేస్తున్నారు. పందెం గెలిచేందుకు ప్రత్యేక వ్యాయామం, పౌష్టికాహారం అందిస్తూ సంక్రాంతి బరిలోకి దించబో తున్నారు. నియోజకవర్గంలోని పందా రాయుళ్ల చేతిలో 100 కి పైగా కోడిపుంజుల కేంద్రాలు ఉన్నట్లు సమా చారం. రూ. లక్షల్లో కోడి పుంజుల వ్యాపారం జరుగుతుంది.

బరుల వేలం పాటలు : గ్రామాలలో ఇప్పటికే కోడి పందేలు, జూదాల నిర్వాహకులు కోడిపందాల బరులు, పేకాట పాయింట్లు వేలం పాటలు నిర్వహించారని తెలుస్తోంది. వీటిలో వేలం పాడుకున్న వారి నిర్ణయమే శిరోధార్యంగా ఒప్పందాలు చేసుకున్నారు. పేకాట పాయింట్లను అత్యధికంగా రూ.10 లక్షల వరకు వేలం పాటలు జరిగినట్లు తెలుస్తుంది. తెలుగు రాష్ట్రాల్లో, ముఖ్యంగా హైదరాబాదులో, బెంగుళూరులో నివసించే వారు స్వగ్రామంలో జరిగే కోడి పందేలపై ఆసక్తితో వస్తున్నారు.ఆన్లైన్లో పుంజులను కొనుగోలు చేసి పెంపకందారులకు అడ్వాన్సు కూడా చెల్లిస్తున్నట్లు తెలిసింది. పందెం పుంజుల పెంపకం, వాటిని బరిలో దింపేందుకు చేసే సన్నద్ధతను వీడియో కాల్లో చూసి సూచనలు చేయడం గమనార్హం. సాంప్రదాయం ముసుగులో కోడిపందేలు, పేకాట నిర్వహించడం పరిపాటిగా మారింది. **ప్రజాశక్తి-హనుమాన్‌జంక్షన్** : సంక్రాంతి పండుగ సందర్భంగా పెద్ద ఎత్తున కోడి పందేలకు రంగం సిద్ధమవుతోంది. ఇప్పటికే నిర్వాహకులు బరులు సిద్ధం చేయగా... భారీ ఎత్తున పుంజుల కొనుగోళ్లు జరుగుతున్నాయి. ఒక్కుంజు ధర రూ.30వేల నుంచి లక్షల్లోకి వెళ్లింది. ఇక నేక రకాల నాటు కోడిపుంజులతో పందెం రాయుళ్లు సిద్ధమవుతున్నారు. ఈ సంవత్సరం సంక్రాంతి పండుగకు వంద కోట్లకు పైగా చేతులు మారనున్నాయని పందెంరాయుళ్లే చెపుతున్నారంటే కోడిపందేలు ఏస్థాయిలో జరుగనున్నాయో అర్థమౌతోంది. గతంలో కొత్తపల్లి, మడిచర్ల, ఓగిరాల గ్రామల్లో కోడిపందేల్లో ఘర్షణలు చెలరేగిన ఘటనలను ఈ సందర్భంగా ప్రజలు గుర్తుచేస్తున్నారు రాష్ట్రంలోనే పేరుగాంచిన అంపాపురం బరి ఈసారి ప్రధానబరిలోనే కోట్లలో పందేలు నడిపేం దుకు అన్నిరకాల హంగులతో ఏర్పాట్లు చివరిదశకు చేరుకున్నాయి. ప్రధాన బరిలో 5 లక్షలపైన పందేలు జరిగితే ప్రక్కన ఏర్పాటు చేస్తున్న 8బరుల్లో 3లక్షల నుండి 50 వేల వరకూ పందేలు జరిగేలా ఏర్పాట్లు పూర్తయ్యాయి. **ప్రజాశక్తి-ఉయ్యూరు** : ఉయ్యూరు మండలపరిధిలో సంక్రాతి పండుగకు కోడిపందేలకు బరులు పెద్దయెత్తున సిద్ధం చేశారు. యేటా పండుగకు కోడిపందేలు, పేకాట, చిన్నబజార్, పెద్దబజార్ ఆట లు పెద్దయెత్తున నిర్వహించడం పరిపాటి. బోళ్లపాడు, ఆకునూరు, పెదఓగిరాలలో పందేలు వేసేందుకు పక్కాగా లైటింగ్తో పాటు పందెం రాయుళ్లకు సకల ఏర్పాట్లు చకచకా జరిగిపోతున్నాయి. పెదఓగిరాల, ఆకునూరులో ఓ ప్రైవేట్ వెంచర్, బోళ్లపాడులో చింతల తోటలో బరుల దగ్గర ఇప్పటికే చాటుమాటుగా పందేలు ప్రారంభించారు. కాగా ఆకునూరు ప్రభుత్వ పాఠశాల ఆవరణలో పెద్దయెత్తు పందేలు వేసేందుకు శనివారం ఉదయానికే టెంట్లువేసి సిద్ధం చేయగా కంకిపాడు సీఐ శ్రీనివాస్, ఉ య్యూరు రూరల్ ఎస్సై అవినాష్ సిబ్బందితో వెళ్లి టెంట్లు, తొలగింపజేశారు. మూర్తిరాజుపాలెం రోడ్డులో ఓ ప్రైవేట్ వెంచర్లోకి మార్చారు.**ప్రజాశక్తి-గుడ్లవల్లేరు** : సంక్రాంతి పండుగ సందర్భంగా గుడ్లవల్లేరు మండలంలో కోడి పందాలు పేకాట శిబిరాలు ఏర్పాట్లు చేస్తున్నారు. మండల కేంద్రమైన గుడ్లవల్లేరు మార్కెట్ యార్డ్ ప్రక్కన భారీ పేకాట, కోడి పందాల శిబిరం అలాగే వేమవరం గ్రామంలో కొండలమ్మ దేవస్థానం సమీపంలో మరో శిబిరం ఏర్పాటు చేస్తున్నట్లు సమాచారం. ఈ శిబిరాల్లో పాల్గొనేందుకు రాష్ట్ర నలుమూలల నుండి పెద్ద సంఖ్యలో జూదర్లు పాల్గొనే అవకాశాలు ఉన్నట్లు తెలుస్తోంది. గత సంవత్సరం ఐదు శిబిరాల్లో నిర్వహించేవారు ఈ సంవత్సరం రెండు మూడు శిబిరాలు మాత్రమే ఏర్పాటు చేసినట్లు సమాచారం.

ఉయ్యూరు మండలం బోళ్లపాడులో సిద్ధంచేసిన బరి

మాట్లాడుతున్న బొమ్మిన కోటేశ్వరరావు

ముగిసిన వాలీబాల్ పోటీలు

ప్రజాశక్తి - రెడ్డిగూడెం: మండలం కేంద్రంలో తెలంగాణ, ఆంధ్రా రాష్ట్ర స్థాయిలో దళితవాడ యూత్ అయ్యంకి వెంకట్, చాట్ల చంటి, చాట్ల సుబ్బు, సగ్గుర్తి ఏసు ఆధ్వర్యంలో జరిగిన వాలీబాల్ టోర్నమెంట్ ఘనంగా ముగిసింది. మొదటి బహుమతి నేస్తం క్లీనిక్ (25,116. దాత బొమ్మిన కోటేశ్వరరావు, టిడిపి యువ నాయకుడు), రెండో బహుమతి నూజివీడు (17,116.దాత అలవాల రవీంద్ర రెడ్డి, వైసిపి యువ నాయకుడు), మూడో బహుమతి రుద్రవరం (దాత నమ్మిక ఏసుబాబు, వైసిపి నాయకులు) గెలుచుకున్నాయి. ఈ సందర్భంగా బొమ్మిన కోటేశ్వరరావు మాట్లాడుతూ 2016 నుండి దళితవాడ యూత్ ఆధ్వర్యంలో కబడ్డీ, వాలీబాల్, షటిల్ బ్యాడ్మింటన్ పోటీలు జరుగుతూ ఉన్నాయనీ అప్పటి నుంచి ఇప్పటి వరకు సంక్రాంతి సందడి మరింత రెట్టింపు స్థాయిలో కనిపించడం జరుగుతుందని అన్నారు. దీనిని ఇలా కొనసాగించాలని కోరారు. నేస్తం క్లీనిక్ అధినేత మారెపోగు విజయ్ కుమార్ విజేతలకు మెమొంటోలను అందజేశారు. ఈ టోర్నమెంట్‌కు మల్లాది రమేష్ రెఫరీగా వ్యవహరించారు.

బిల్డర్స్ అసోసియేషన్ డైరీ ఆవిష్కరణ

ప్రజాశక్తి - విజయవాడ అర్బన్ : బిఎఐ (బిల్డర్స్ అసోసియేషన్ ఆఫ్ ఇండియా) అమరావతి చాప్టర్ నూతన డైరీ ఆవిష్కరణ కార్యక్రమం శనివారం నగరంలోని అసోసియేషన్ కార్యాలయంలో జరిగింది. ఈ సందర్భంగా డైరీని స్కూల్ ఆఫ్ ప్లానింగ్ అండ్ ఆర్కిటెక్చర్ డైరెక్టర్ ఎస్.రమేష్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బిల్డర్లకు సంబంధించి ఆర్కిటెక్చర్ రూపకల్పనలో తగిన విధంగా సహకారం అందిస్తామని తెలిపారు. బిఎఐ అమరావతి ఛాప్టర్ అధ్యక్షులు టి.పానకాలరావు మాట్లాడుతూ భవన నిర్మాణాలకు సంబంధించి అనేక సమస్యలతో ఇబ్బందులు పడుతున్నామని వారి సమస్యలు పరిష్కరించేందుకు ప్రభుత్వం కృషి చేయాలన్నారు. ఎపి ఛాంబర్ ఆఫ్ కామర్స్ అధ్యక్షులు పొట్లూరి భాస్కర్ మాట్లాడుతూ ఆంధ్రా ఛాంబర్‌లో బిల్డర్స్ అసోసియేషన్ సభ్యులుగా కావడం ఆనందంగా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో బిఎఐ వైస్ ఛైర్మన్ ఏ.నాగమల్లేశ్వరరావు, బిఎఐ ఎపి చైర్మన్ బి.రాఘవరావు, సౌత్‌జోన్ ఇన్‌ఛార్జి వల్లభనేని వెంకటేశ్వరరావు, తదితరులు పాల్గొన్నారు.

కియా కాంపాక్ట్ కారు ఆవిష్కరణ

ప్రజాశక్తి - హెల్త్ యూనివర్శిటీ : ప్రీమియం కార్లలో అగ్రగామిగా ఉన్న కియా కాంపాక్ట్ ఎస్యూ్య న్యూ సోనెట్ కారును అత్యాధునిక సదుపాయాలతో మార్కెట్లోకి తీసుకువచ్చినట్లు కియా షోరూమ్ ప్రతినిధి ఎం.శ్రీని వాసన్ తెలి పారు. నగగరంలోని కియా సోనెట్ కార్యాల యంలో ఆయన మాట్లా డుతూ న్యూ సోనెట్ కారు ధర రూ.7.99 లక్షలు ఎక్స్ షోరూమ్ ధరగా ప్రారంభమవుతుందని తెలిపారు. అత్యుత్తమ ఫీచర్లతో పాటు హై సేఫ్టీ ఫీచర్లు ఉన్నాయని తెలిపారు. అసాధారణమైన డిజైన్, సాంకేతిక నైపుణ్యంతో కొత్త సోనెట్‌తో అత్యధిక సదుపాయాలను పొందొచ్చని పేర్కొన్నారు. రానున్న కాలంలో నూతన ఉత్పత్తులను తీసుకురానున్నట్లు తెలిపారు. వినియోదారుల అభిప్రాయాల మేరకు ఎప్పటికపుడు ఆవిష్కరణలు చేస్తున్నామని తెలిపారు.

క్షణక్షణం రాజకీయం

'ప్రజా సేవకు రాజకీయాల్లోకి వచ్చా. ఆ పార్టీ సిద్ధాంతాలు నచ్చి కండువా కప్పుకున్నా. ఈ మాటలు రోజు వింటూనే ఉన్నాం.... అధికార ప్రతిపక్ష పార్టీల్లో కొందరు నేతలు సీట్ల కోసం చేస్తున్న ఫీట్లు చూస్తే చెప్పే మాటలకు చేసే చేతలకు ఎంత వ్యత్యాసం ఉంటుందో అర్థం అవుతుంది. తమ స్వార్థం కోసం రోజుకో పార్టీ కండువా భుజాన కప్పుకునేందుకు సిద్ధపడిపోతున్నారు. కృష్ణా, ఎన్‌టిఆర్ జిల్లాల్లో ఆయా పార్టీల్లోని కొందరు నేతలను పరిశీలిస్తే ఈ విషయం తేటతెల్లం అవుతోంది. ఎన్నికలు సమీపిస్తున్న కొద్దీ అధికార వైసిపి, ప్రతిపక్ష టిడిపిల్లో అంతర్గత విబేధాలు వీధిన పడుతున్నాయి.'

టిడిపి విజయవాడ పార్లమెంట్ అభ్యర్థిని మార్చడానికి సిద్ధపడటంతో ఆ పార్టీ ఎంపి కేశినేని శ్రీనివాస్ (నాని) ఇటీవల వైసిపి తీర్థం పుచ్చుకున్నారు. రాబోయే ఎన్నికల్లో వైసిపి విజయవాడ అభ్యర్థిగా పోటీ చేసేందుకు సిద్ధపడుతున్నారు. మచిలీపట్నం ఎంపి వల్లభనేని బాలశౌరికి తిరిగి పార్టీ టిక్కెట్ ఇచ్చేందుకు వైసిపి అధిష్టానం నిరాకరించింది. తాజాగా బాలశౌరి వైకాపాకు రాజీనామా చేశారు. తాను జనసేనలో చేరుతున్నట్లు ఎక్స్‌లో పోస్టు చేసినట్లు తెలుస్తోంది. ఈ నేపథ్యంలోనే మచిలీపట్నం, గుంటూరు పార్లమెంట్‌లో ఒక స్థానం నుంచి జనసేన అభ్యర్థిగా బాలశౌరి పోటీ చేయడం ఖాయమైందనే ఊహాగానాలు వినవస్తున్నాయి. ఇటీవల కొద్ది రోజుల వరకు నాని వైకాపాను, బాలశౌరి టిడిపిపైన విమర్శలు గుప్పించారు. ఎంపి బాలశౌరికి, మచిలీపట్నం ఎమ్మెల్యే పేర్ని వెంకట్రామయ్య(నాని)కి మధ్య ఆధిపత్య పోరు సాగింది. ఈ నేపథ్యంలోనే ఎంపి చొరవతో భోగరాజు పట్టాభిసీతారామయ్య భవన్ నిర్మాణానికి యూనియన్ బ్యాంకు నిధులు రూ.40 కోట్ల కేటాయించినా కార్పొరేషన్‌లో ప్లాన్ అప్రూల్ అవ్వకుండా నాని అడ్డుపడ్డారనే ఆరోపణలు వినవచ్చాయి. వైసిపి విడుదల చేసిన రెండో జాబితాలోనే నాని కుమారుడు పేర్ని కృష్ణమూర్తి (కిట్టు)ను మచిలీపట్నం ఎమ్మెల్యే అభ్యర్థిగా పోటీ చేసేందుకు వైసిపి అధిష్టానం గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. మూడో జాబితాలోనూ మచిలీపట్నం ఎంపి బాలశౌరికి చోటు దక్కలేదు. ఈ క్రమంలోనే పార్టీకి బాలశౌరి రాజీనామా చేసినట్లు తెలుస్తోంది.

పెనమలూరు ఎమ్మెల్యే కొలుసు పార్థసారధి వైకాపా చేపట్టిన సామాజిక సాధికార బస్సు యాత్రలోనే తన అసమ్మతిని తెలియజేశారు. నియోజకవర్గ తనను ప్రజలు గుండెల్లో పెట్టుకున్నా ముఖ్యంత్రి జగన్ మాత్రం తనను గుర్తింలేదని వ్యాఖ్యానించారు. మూడో జాబితాలో మంత్రి జోగి రమేష్‌ను పెనమలూరు నియోజకవర్గ సమన్వయకర్తగా వైసిపి ప్రకటించింది. జోగి రమేష్‌ను సమన్వయకర్తగా ప్రకటించడాన్ని వైకాపా పెనమలూరు ప్రాంతంలోని నేతలు వ్యతిరేకిస్తున్నారు. స్థానిక నేతలకే ఎమ్మెల్యే సీటు ఇవ్వాలని ఆ పార్టీ నాయకులు శనివారం ఆందోళనలు దిగారు. పార్టీ పెడన నియోజకవర్గ సమన్వయకర్తగా జిల్లా పరిషత్ చైర్‌పర్సన్ ఉప్పాల హారిక భర్త ఉప్పాల రామును నియమించింది. మంత్రి జోగి ఉప్పాల హారిక గ్రూపుల మధ్య ఈ నియోజకవర్గంలో ఇటీవల వరకు ఆధిపత్య పోరు సాగింది. పార్టీ అధిష్టానం జోగికి స్థాన చలనం కలిగించడాన్ని ఆయన అనుచరులు జీర్ణించుకోవడం లేదు. ఎన్‌టిఆర్ జిల్లా విజయవాడ సెంట్రల్ అసెంబ్లీ స్థానానికి పశ్చిమ ఎమ్మెల్యే, మాజీ మంత్రి వెలంపల్లి శ్రీనివాస్‌ను సమన్వయకర్తగా ప్రకటించడం ఆ నియోజకవర్గ ప్రస్తుత ఎమ్మెల్యే మల్లాది విష్ణుకు మింగుడుపడటం లేదు. శ్రీనివాస్‌కు సహకరించమని విష్ణు, ఆయన అనుచరులు బాహాటంగానే చెబుతున్నారు. పార్టీ తిరువూరు సమన్వయకర్తను మార్చుతారనే ఊహాగానాలు వినవస్తున్నాయి. ఈ నేపథ్యంలో ఎమ్మెల్యే రక్షణ నిధి సైతం అసంతృప్తితో ఉన్నట్లు తెలుస్తోంది.

టిడిపిలోనూ కుమ్ములాటలు

టిడిపిలో నేతల్లోనూ అంతర్గత విబేధాలు బహిర్గతమవుతున్నాయి. ఒకపక్క పెనమలూరు ఎమ్మెల్యే కె.పార్థసారధి టిడిపిలో చేరటానికి రంగం సిద్ధం చేసుకున్నారు. మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబుతోనూ దీనిపై చర్చించినట్లు ఊహాగానాలు వినవచ్చాయి. పెనమలూరు అసెంబ్లీ టిక్కెట్ ఇస్తేనే టిడిపిలో సారధి చేరతారని ఆయన అనుచరులు చెబుతున్నారు. అయితే ఈ పరిణామాలపై టిడిపి పెనమలూరు నియోజకవర్గ ఇన్‌ఛార్జి బోడే ప్రసాద్ తన అనుచరులతో శుక్రవారం బేటీ అయ్యారు. సారధికి సీటు ఇవ్వడాన్ని అంగీకరించమని టిడిపి అధిష్టానానికి తేల్చి చెప్పినట్లు తెలుస్తోంది. వైకాపా ఎమ్మెల్యేగా టిడిపి, ఆ పార్టీ నేతలపై దూషణలకు దిగిన సారధికి సీటు ఇచ్చినా కేడర్ సహకరించదని టిడిపి అధిష్టానానికి తేల్చిచెప్పినట్లు తెలుస్తోంది. దీంతో టిడిపి అధిష్టానం పునరాలోచనలో పడిందని ఆ పార్టీ కేడర్ చర్చించుకుంటోంది. సారధి దారెటో వేచి చూడాల్సి ఉంది. పెడన అసెంబ్లీ సమన్వయకర్తగా కాగిత కృష్ణప్రసాద్ ఉన్నా ఆ సీటుకు మాజీ డిప్యూటీ స్పీకర్ బూరగడ్డ వేదవ్యాస్ ప్రయత్నిస్తున్నారు. తిరువూరు మాజీ ఎమ్మెల్యే నల్లగట్ల స్వామిదాసు తాజాగా టిడిపిని వీడారు. ఎంపి, ఎమ్మెల్యే అభ్యర్థుల ప్రకటన చేసే క్రమంలో మరికొందరు అసంతృప్తి నేతలు పార్టీని వీడే అవకాశం ఉంది.

- డిఎస్ఆర్‌వి.ప్రసాద్

గర్భాశయ కేన్సర్ నివారణకు వ్యాక్సిన్

ప్రముఖ కేన్సర్ వైద్య నిపుణులు డాక్టర్ ఎ.వై.రావు

మాట్లాడుతున్న డాక్టర్ ఎ.వై.రావు

ప్రజాశక్తి - హెల్త్ యూనివర్శిటీ : గర్భాశయ ముఖద్వార కేన్సరు నిరోధానికి హెచ్‌పివి వ్యాక్సిన్ ఇపుడు అందరికీ అందుబాటులో ఉందని, ప్రముఖ కేన్సరు వ్యాధి నిపుణులు డాక్టర్ ఎ.వై.రావు అన్నారు. బెంజిసర్కిల్ వద్ద గల వాసవ్య నర్సింగ్ హోమ్‌లో శనివారం డాక్టర్ మారు అధ్యక్షతన 'కేన్సరు సర్విక్స్' అనే అంశంపై ప్రసంగించారు. స్త్రీలల్లో గర్భాశయ ముఖద్వారానికి కేన్సరు కేసులు ఎక్కువగా వస్తున్నాయని, ఏటా ఒక లక్షా32 వేల మంది ఈ కేన్సరుకు గురవుతున్నారని అన్నారు. ఈవ్యాధి రాకుండా నివారించేందుకు హెచ్.పి.వి.వ్యాక్సిన్ ఆరు నెలల్లో మూడు ఇంజక్షన్లు చేయించుకోవాలన్నారు. 16 ఏళ్లలోపు వివాహమై దాంపత్య సంబంధాల్లో పాల్గొన్నవారికి, చిన్న వయసులోనే పిల్లలు కలిగినవారికి, విచ్చలవిడి సెక్సు సంబంధాలు ఉన్నవారికి, సుఖ వ్యాధులతో తరచూ బాధపడేవారికి సర్విక్స్ కేన్సరు రావడానికి అవకాశం ఎక్కువ అన్నారు. మొదట్లో నెలకు ఒకసారి చొప్పున రెండుసార్లు పాప్‌స్మియర్ టెస్టు చేయించకుని ఆతరువాత మూడు ఏళంలకు ఒకసారి టెస్టు చేయించుకుంటే వ్యాధిని తొలిదశలోనే గుర్తించి చికిత్స పొందవచ్చన్నారు. ఈ కార్యక్రమంలో పలువురు ప్రశ్నలను అడిగి తమ సందేహాలను నివృత్తి చేసుకున్నారు.

కోడిపందేలు నిర్వహిస్తే కఠిన చర్యలు

ఫ్లెక్సీలతో పోలీసుల హెచ్చరిక

ప్రజాశక్తి - రెడ్డిగూడెం : మండలంలో సంక్రాంతి పండుగ సందర్భంగా కోడి పందాలు, జిగ్గాట, పేకాట మొదలైన జూదాలు నిర్వహిస్తే వారిపై కఠినమైన చర్యలు తీసుకుంటామని స్థానిక పోలీసు డిపార్ట్మెంట్ వారు ఫ్లెక్సీలతో హెచ్చరికలు జారీ చేశారు. ప్రతి గ్రామంలో ప్రధాన సెంటర్లలో ఫ్లెక్సీలు కట్టి హెచ్చరిక జారీ చేస్తూ ప్రజలకు అవగాహన కల్పిస్తూ ఉన్నారు. సంక్రాంతిని ప్రతి ఒక్కరూ సంతోషంగా జరుపుకోవాలని వారు కోరుతున్నారు.

కోడిపందేల బరులు ధ్వంసం

గంపలగూడెం : సంక్రాంతి పండుగను పురస్కరించుకొని ఏర్పాటుచేసిన కోడిపందాల బరులను ధ్వంసం చేసినట్లు స్థానిక ఎస్సై పి.రాంబాబు తెలిపారు. ఊటుకూరులో ఈ ఘటన చోటు చేసుకోగా, ఇప్పటికే కోడి పందాలు నిర్వహిస్తున్న ఐదుగురిని అదుపులోకి తీసుకొని, రెండు కోళ్లను స్వాధీనపరుచుకున్నారు. కోడిపందాలు, పేకాట, ఇతర జూదాలు నిర్వహిస్తే కఠిన చర్ల చేపడతామని ఎస్ఐ హెచ్చరించారు.

కోడిపందాల నిర్వాహకులను అదుపులోకి తీసుకున్న పోలీసులు

జనసేన గయాసుద్దీన్ ఆధ్వర్యంలో

5 వేల మందికి సంక్రాంతి కానుక

ప్రజాశక్తి - భవానీపురం : సంక్రాంతి పండుగ సందర్భంగా ఐదువేల మంది పేదలకు 15 రకాల నిత్యావసర సరుకులతో కూడిన కిట్లను జనసేన విజయవాడ నగర అధికార ప్రతినిధి, మైనార్టీ నాయకులు, ఐజా గ్రూప్ చైర్మన్ షేక్ గయాసుద్దీన్ (ఐజా) అందజేశారు. శనివారం భవానీపురం స్వాతి థియేటర్ సమీపంలో గల మసీదు రజా దగ్గర ఏర్పాటు చేసిన భారీ కార్యక్రమంలో ఆయన ఈ సరుకులను పేదలకు ఐజా చేతుల మీదుగా అందజేశారు. ఈ సందర్భంగా గయాసుద్దీన్ మాట్లాడుతూ ఐదేళ్ల క్రితం తాను ఇచ్చిన మాట ప్రకారం ప్రతి సంవత్సరం హిందువులకు సంక్రాంతి కానుక, ముస్లింలకు రంజాన్ తోఫా, క్రిస్టియన్లకు క్రిస్మస్ కానుకలను అందజేస్తున్నట్లు తెలిపారు. ప్రతి పేదవాడు తమ పండుగలను సంతోషంగా చేసుకోవాలనే ఉద్దేశంతోనే ఈ కానుకలను అందజేస్తున్నట్లు ఐజా తెలిపారు. ఈ సందర్భంగా జనసేన అధ్యక్షులు పవన్ కళ్యాణ్‌కు, విజయవాడ నగర ప్రజానీకానికి ఆయన సంక్రాంతి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పలువురు జనసేన నాయకులు, ఐజా గ్రూప్ సభ్యులు పాల్గొన్నారు. ఐజా అందజేస్తున్న సంక్రాంతి కానుకను తీసుకునేందుకు వేలాదిగా ప్రజలు తరలి రావడంతో ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా భవానీపురం పోలీసులు బందోబస్తు ఏర్పాటు చేశారు.

సంక్రాంతి సరుకుల కిట్‌ను అందజేస్తున్న జనసేన నాయకులు గయాసుద్దీన్ తదితరులు

ప్రజాశక్తి
ప్రతి అక్షరం... ప్రజల పక్షం

పుట్టినరోజు, వివాహ వేడుక, పదవీ విరమణ, జయంతి, వర్థంతి, శ్రద్ధాంజలి మరియు లీగల్ మొదలగు అన్నిరకాల ప్రకటనలకై...

మీ బంధు మిత్రులకు తక్కువ సమయంలో సమాచారం తెలపాలంటే తక్కువ ఖర్చుతో ప్రకటనలకై మీ సమీపంలోని ప్రజాశక్తి కార్యాలయంలో గానీ లేదా క్రింది నెంబర్‌కు గానీ సంప్రదించగలరు.
సెల్ నెం: 94900 99530, 94900 99218

విజ్ఞప్తి
స్థానిక వార్తలతో పాటు, జాతీయ, అంతర్జాతీయ వార్తలు, విశ్లేషణల సమాహారం... ప్రజాశక్తి. చందా దారులుగా చేరండి.
94900 99218, 9490099530 నెంబర్లను సంప్రదించండి.